ఎందరో మహానుభావులు అందరూ రాజకీయ చతురులు
మధ్య పేజీల్లో..

ఈనాడు కర్నూలు
సోమవారం 14 ఆగస్టు 2017 16 పేజీలు

ప్రత్యామ్నాయం పడకేసింది



- కాగితాలకే పరిమితమైన సాగు ప్రణాళికలు
- ఖరీఫ్‌లో కరవైన మార్గదర్శనం
- రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలు
- క్షేత్రస్థాయిలో కనిపించని అధికారులు

కర్నూలు (సచివాలయం, పాతనగరం), న్యూస్‌టుడే: ఖరీఫ్ ఆశలు అడుగంటిపోయాయి. కీలకమైన మాసాల్లో వరుణుడు మొహం చాటేయడంతో సాగు ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ఇప్పటికే సాగైన పంటలకు ఇబ్బందులు లేకున్నా మిగిలిన రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారిం చాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. ఇదే సమయంలో క్షేత్రస్థాయిలో రైతులను తగిన సూచనలు, సలహాలు ఇచ్చి మార్గదర్శనం చేయకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

వర్షపాతం ఇలా..

ఈ ఏడాది ఖరీఫ్‌లో మాసాల వారీగా వర్షపాతం వివరాలు (మి.మీ.లలో)

మాసం	సాధారణ వర్షపాతం	కురిసిన వర్షపాతం	తేడా
జూన్	77.2	109.2	42%
జులై	117.2	63.5	-46%
ఆగస్టు	135	50.60	-62%

జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ పంటల సాగు చతికిలపడింది. సాధారణ విస్తీర్ణం 6,36,424 హెక్టార్లు కాగా ప్రస్తుతానికి 4,04,834 హెక్టార్లలో (64%) పంటలు సాగైనట్లు వ్యవసాయ, ప్రణాళిక శాఖల గణాంకాలు చెబుతున్నాయి. జిల్లాలో ప్రధాన ఆహార పంట అయిన వరి సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఓవైపు వర్షాభావ పరిస్థితులు, మరోవైపు సాగునీటి జలాశయాల్లో నీరు లేక కాలువలు వెలవెలబోతున్నాయి. ప్రాజెక్టుల కింద పంట పొలాలున్న రైతులకు గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. వరి తప్ప ఇతర పంటలు సాగు చేయని రైతులకు ప్రత్యామ్నాయమే శరణ్యమయ్యింది. వరి సాధారణ సాగు 76,474 హెక్టార్లు కాగా ఇప్పటివరకు 4,790 హెక్టార్లలో (06 %) శాతం మాత్రమే సాగయ్యింది. తాగునీటికే కటకటలాడుతున్న పరిస్థితులు మరింత ఆందోళన రేకెత్తిస్తున్నాయి.

అంతంత మాత్రంగానే పప్పుదినుసుల సాగు

జిల్లాలో ఏటా కంది పంట అత్యధికంగా సాగవుతూ వస్తోంది. గత ఏడాది లక్ష హెక్టార్లలో సాగవగా ఈ ఖరీఫ్‌లో సగానికి సగం పడిపోయి 52,916 హెక్టార్లకు పరిమితయ్యింది. ప్రస్తుతం రైతులు కంది సాగుచేసే పరిస్థితులు కనిపించడం లేదు. పెసలు సాధారణ సాగు 1,811 హెక్టార్లు కాగా 1,057, కొర్ర 14,192 హెక్టార్ల సాధారణ సాగుకుగాను 3948 హెక్టార్లకే పరిమితమైంది.

కన్నీళ్లు తెప్పించనున్న ఉల్లి

తల్లి చేయని మేలు ఉల్లి చేస్తుందనేది నానుడి. సగటున ప్రతి మనిషి రోజుకు వంద గ్రాముల ఉల్లి వినియోగిస్తుంటారు. అలాంటి ఉల్లికి ఈ ఏడాది ఖరీఫ్‌లో గడ్డు (మిగతా 2లో)



క్షేత్రస్థాయి పరిశీలనలో రెవెన్యూ అధికారులు(పాతచిత్రం)

వలస ఓట్ల వడపోత

- ఇంటింటి పరిశీలనతో బోగస్ ఓటర్లకు చెక్
- మూడేళ్ల కాలంలో 23 వేల నకిలీల తొలగింపు

న్యూస్‌టుడే, నంద్యాల: నంద్యాలలో బోగస్ ఓటర్లకు చెక్ పెట్టేందుకు ఎన్నికల అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరపడంతో వేలాది బోగస్ ఓట్లకు కోత పడింది. గతంలో ఈ అసెంబ్లీ నియోజకవర్గంలో స్థానికులే కాకుండా ఇతర నియోజకవర్గాలు, ఇతర దేశాల్లో నివసిస్తోన్న వారి పేర్లు సైతం ఓటరు జాబితాలో నమోదైన సంగతి తెలిసిందే. దీంతో ఈ పర్యాయం గంపగుత్తగా ఓట్ల నమోదుకు అధికారులు అభ్యంతరం తెలపడంతో కొందరు నాయకుల ఆటలు సాగలేదు. గత ఎన్నికల్లో కట్టలుకట్టలుగా దరఖాస్తులు తెచ్చి బలవంతంగా అధికారులతో నమోదు చేయించుకున్న ఓట్లన్నంటిపైనా క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. కొత్తగా వచ్చిన 16 వేల దరఖాస్తులపైన కూడా పరిశీలన జరపడంతో అసలు సంగతి బయటపడింది. మూతపడిన వై.ఎస్.నగర్‌లోని కొన్ని ఇళ్లల్లో, నందమూరినగర్ ప్రాంతంలోని ఇళ్లల్లో నివాసం ఉంటున్నట్లు ఆధారాలు సృష్టించి ఓటర్లుగా గత ఎన్నికల్లో నమోదు చేయించుకున్నట్లు ఎన్నో విమర్శలు రావడంతో ఈసారి పకడ్బందీగా వ్యవహరించారు. గత మూడు ఎన్నికలను పరిశీలిస్తే నంద్యాలలో నకిలీ ఓటర్ల బాగోతం ఏమిటో (మిగతా 2లో)



గోకుల కృష్ణా.. గోపాల కృష్ణా: సోమవారం జిల్లాలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు.

ఇ-చలానా.. చెల్లదు వసూళ్ల ఘరానా

- జరిమానా విధింపులో పారదర్శకత
- సేవా పన్నుపైనే అసంతృప్తి

మోటారు వాహన చట్టం ప్రకారం జరిమానాలు ఇలా

నిబంధన ఉల్లంఘన	జరిమానా(రూ.)
శిరస్త్రాణం లేకపోవడం	100
సీటు బెల్టు లేకపోవడం	100
లైసెన్సు లేకపోవడం	500
అతివేగం	400
కాలుష్య నివారణ దస్త్రం	1,000
చరవాణిలో మాట్లాడితే	1,000
రాంగ్ పార్కింగు	1,000
వాహనం రిజిస్ట్రేషన్ లేకుంటే	2,000 నుంచి 5,000
ప్రమాదకరమైన డ్రైవింగు	1,000

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ప్రభుత్వ వాహనదారుల, ప్రజల శ్రేయస్సు కోసమే రహదారి నిబంధనలను ప్రవేశపెట్టింది. వీటిని కచ్చితంగా అమలు చేస్తే రహదారి ప్రమాదాలు బాగా తగ్గుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే నిబంధనల అమలుపై ప్రభుత్వం, పోలీసు శాఖ కచ్చితమైన విధానాన్ని అమలు చేయాలని భావిస్తోంది. దీనిలో భాగంగానే ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని చోట్ల ఇ-చలానా విధానాన్ని అమలు చేస్తోంది. మన జిల్లాలోనూ దీని అమలుకు జిల్లా పోలీసు యంత్రాంగం సమాయత్తమైంది. ఇప్పటికే పలు చోట్ల పోలీసు అధికారులకు ఈ విధానంపై శిక్షణ ఇవ్వడంతోపాటు నిబంధనలు పాటించని వాహనదారులపై ప్రయోగాత్మకంగా జరిమానాలు విధించడం ప్రారంభించారు. ఈ విధానం అమలైతే జరిమానా విధింపులో పారదర్శకత పెరగనుంది. కాగా, జరిమానా చెల్లింపుల్లో వాహనదారులు నిర్లక్ష్యం (మిగతా 2లో)



ఇ-చలానా అమలు చేస్తున్న అధికారులు

ఇ-చలానా.. చెల్లదు వసూళ్ల ఘరానా

(మొదటిపేజీ తరువాయి) ప్రదర్శిస్తారనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.

జిల్లాలో కేసులు...

సంవత్సరం	విధించిన కేసులు
2013	రూ.1.29 లక్షలు
2014	రూ.1.67 లక్షలు
2015	రూ.2.29 లక్షలు
2016	రూ.2.89 లక్షలు(సుమారుగా)

☛ ఈ విధానంలో పోలీసులు కాగిత రహితంగా విధులు నిర్వహిస్తారు. జరిమానా డబ్బులు వెంటనే చెల్లించేందుకు సిద్ధమైతే స్వైప్ యంత్రం ద్వారా చెల్లింపులు స్వీకరిస్తారు. వెంటనే రసీదును కూడా ఇస్తారు

అవినీతికి చెల్లు..

వాహనాల తనిఖీ అంటేనే ప్రజలు భయపడిపోతారు. కారణం తనిఖీ పేరుతో వాహనదారులను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తారనే అపవాదు ఉంది. నిబంధనలు పాటించని వాహనదారుల నుంచి అనధికారికంగా డబ్బులు వసూలు చేసిన ఉదంతాలు అనేకం. ఇ-చలానాతో ఇలాంటి అక్రమ వసూళ్లు ఉండవు. నిబంధనలకు విరుద్ధంగా వెళ్తున్న వాహనాన్ని పట్టుకుని పోలీసులు ఇ-చలానా ద్వారా జరిమానా విధిస్తారు. దీన్ని వాహనదారుడు మీసేవ కేంద్రంలో చెల్లించాలి. ఆన్‌లైన్ ద్వారా కూడా జరిమానా సొమ్ము చెల్లించవచ్చు. ఈ విధానంలో పోలీసులకు ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం ఉండదు.

వెంటనే చెల్లించాల్సిన అవసరం ఉండదు

సాధారణంగా నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారుడి నుంచి పోలీసులు వెంటనే జరిమానా సొమ్మును అక్కడికక్కడే వసూలు చేయాల్సి ఉంది. ఒక్కోసారి వాహనదారుడు పనిమీద వెళ్తూ జేబులో తగినంత డబ్బులు ఉండని పక్షంలో అతడు జరిమానా చెల్లించే వరకు పోలీసులు వాహనం తాళం చెవులను అనధికారికంగా తమ వద్దనే ఉంచుకుంటారు. తెలిసిన వాళ్లు వచ్చి డబ్బులు తెచ్చి జరిమానా చెల్లించే వరకు వాహనాన్ని వదలరు. ఇలాంటి సమస్యలను ఇ-చలానా అధిగమిస్తుంది. ఒక్కోసారి వాహనదారుడు అత్యవసర


గతంలో జరిమానాలు ఇలా ఉండేవి (దాచిన చిత్రం)

పనిమీద వెళ్తుంటారు. నిబంధనలు పాటించడంలేదని పోలీసులు పట్టుకుని జరిమానా విధిస్తారు. జరిమానా చెల్లించే లోపు అతడిని అక్కడినుంచి కదలనివ్వరు. తాను వెళ్లాల్సిన అత్యవసరమైన పనికి దూరం కావాల్సి ఉంటుంది. ఇ-చలానా ఉంటే ఇలాంటి సమస్యలు ఉండవు.

విధింపు ఇలా...

నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాన్ని పట్టుకుంటారు. అవసరమైతే వాహనం నంబరును ఫొటో తీస్తారు. వెంటనే ఆన్‌లైన్లో ఉన్న సదరు వాహనం నంబరు ఆధారంగా యజమానికి విధించిన జరిమానా సందేశం వెళ్తుంది. ఆ వాహనం సంఖ్యపై ఆన్‌లైన్లో జరిమానా సమాచారం నమోదవుతుంది. యజమాని జరినామాను మీసేవకు వెళ్లి చెల్లించాల్సి ఉంటుంది. ఈ విధానంలో నిబంధనల మేరకే జరిమానా ఉంటుంది. అధికంగా విధించే అవకాశం ఉండదు.

ఇతరులకు వాహనం ఇచ్చే, విక్రయించే ముందు ఆలోచించాల్సిందే

మనం ఎవరికైనా మన వాహనాన్ని ఇచ్చే సమయంలో ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సి ఉంటుంది. మన వాహనాన్ని లైసెన్సు లేని వారికి ఇచ్చినప్పుడు అతడిని పోలీసులు పట్టుకున్నప్పుడు అప్పటికప్పుడు మన వాహనం తీసుకున్నవారు జరిమానా చెల్లిస్తే ఫర్వాలేదు. అలాచేయని పక్షంలో మన చిరునామాకు ఇ-చలానా వస్తుంది. మనమే వెళ్లి జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. మనం ఒక వాహనాన్ని ఎవ్వరికైనా విక్రయిస్తే వెంటనే అతని పేరుపై పూర్తిగా వాహనాన్ని బదిలీ చేయాలి. లేనిపక్షంలో అతడి నిబంధనల ఉల్లంఘనలకు సైతం మనమే జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. వాహనం సంఖ్య లేకున్నా దాని ఛాసిస్ నంబరు ద్వారా యజమానిని తెలుసుకుని అతడికి జరిమానా విధిస్తారు. ఇలా వాహనం ఎవ్వరికైనా ఇచ్చే, విక్రయించే సమయంలో పూర్తిగా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. కొనే సమయంలోనూ ఆన్‌లైన్లో సంబంధిత వాహనంపై ఏవైనా జరిమానాలు ఉన్నాయో లేవో తెలుసుకోవాలి. ప్రజలకు ఈ విధానంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. దీనిలో భాగంగా సభలు, సమవేశాలు ఏర్పాటు చేయాలి. ఆటోవాలాలకు, జీపు, కార్ల డ్రైవర్లకు మంత్రణం నిర్వహించాలి. డిగ్రీ, ఇంజినీరింగ్, మహిళా సంఘాలతో అధికారులు సమ్మిళితమవ్వాలి. ఇ-చలానాతో కలిగే లాభాలను వివరించాల్సి ఉంది.

ప్రతి చలానాపై రూ.35 సేవాపన్ను

సాధారణంగా శిరస్త్రాణం లేకుండా ద్విచక్ర వాహనం నడిపితే రూ.100 అపరాధ రుసుం విధిస్తారు. ఇ-చలానా ప్రకారం జరిమానా రూ.135 ఉంటుంది. అదనంగా విధించే ఈ సొమ్ము సేవా పన్నుగా పరిగణిస్తున్నారు. ప్రతి చలానాపై ఈ పన్నును తప్పక విధించనున్నారు. ఇది వాహనదారులకు ఓ విధంగా భారమే.



మంచి పద్ధతే అవుతుందని భావిస్తున్నా

– కృష్ణారెడ్డి, మెడికల్ స్టోర్ యజమాని, ఆళ్లగడ్డ

ఇ-చలానాతో పారదర్శకత ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాన్ని పట్టుకున్నా వెంటనే చలానా రాసి బండిని వదిలేస్తారు. అదనపు వసూళ్లు ఉండవు. జరిమానా చెల్లించేందుకు గడువు కూడా ఉంటుంది.

ప్రజలు దస్త్రాలన్నీ కలిగి ఉండటం ఉత్తమం.

– బాలరాజు, ఉపాధ్యాయుడు, ఆళ్లగడ్డ



చలానా, జరిమానా, పోలీసులు మొదలైన వాటన్నింటి నుంచి తప్పించుకోవాలంటే మనం వాహనానికి సంబంధించిన దస్త్రాలన్నీ కలిగి ఉండటం ఉత్తమం. దస్త్రాలు లేకపోవడంతో జరిమానా కట్టడం.. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా ఉంటుంది. అందుకే ఈ మధ్య రవాణా శాఖ కొత్త విధానాలు అమల్లోకి తేవడంతో అన్ని దస్త్రాలను సులభంగా పొందే వీలుంది. వాహనాన్ని అమ్మినా, కొన్నా వెంటనే అతడి యజమాని పేరుమీద బదిలీ చేయవచ్చు.



అవగాహన కల్పించాలి

– భాస్కర్, ఆటో డ్రైవరు, ఆళ్లగడ్డ

ఇ-చలానాపై మాకెవరికీ అవగాహ లేదు. మొదట ప్రజలకు, వాహనదారులకు, చోదకులకు దీనిపై అవగాహన కల్పించాలని కోరుతున్నాను. అదనంగా విధించే సేవాపన్ను రూ.35 లేకుండా చూడాలి.

ఇ–చలానాలో మంచే జరుగుతుంది

– చక్రవర్తి, డీఎస్పీ, ఆళ్లగడ్డ



ఇ-చలానా విధానంతో మంచే జరుగుతుందని భావిస్తున్నాము. తొలిసారిగా ఆదివారం ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులకు దీనిపై శిక్షణ ఇచ్చాం. త్వరలోనే ప్రజలకు, వాహనదారులకు, చోదకులకు అవగాహన కల్పిస్తాం. చిన్నచిన్న లోపాలు కన్పిపిస్తే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.

ప్రత్యామ్నాయం పడకేసింది

(మొదటిపేజీ తరువాయి) పరిస్థితి ఏర్పడింది. రాయలసీమ జిల్లాలతో పాటు రాష్ట్రంలోనే అత్యధికంగా సాగయ్యే జిల్లాల్లో కర్నూలు ప్రథమస్థానంలో ఉంటుంది. ఖరీఫ్‌లో సాధారణ సాగు 20,754 హెక్టార్లు కాగా గడిచిన మూడు మాసాల్లో 9,121 హెక్టార్లలో మాత్రమే సాగయ్యింది. అవసరానికి తగిన ఉల్లి ఉత్పత్తులు లేకపోవంతో ఈనెలలో క్వింటాలు రూ.3వేలకు పైగా ధర పలికింది.

ఎరుపెక్కనున్న మిర్చి

గత ఏడాది నష్టపోయిన మిరప రైతులు ఈఏడాది మిర్చి పంట సాగు చేసేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీనికితోడు వర్షాలు సాగుకు అనుకూలించలేదు. పూర్తిస్థాయిలో మిరప సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. 16,936 హెక్టార్ల సాధారణ సాగు కాగా కేవలం 4103 హెక్టార్లలో మిరప సాగయ్యింది. ఈ ఏడాది ఖరీఫ్ ముగిసేనాటికి ఆరువేల హెక్టార్లకు మించి సాగయ్యే పరిస్థితి లేదని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

తెల్లబంగారినిదే ముందంజ

గత ఏడాది ఖరీఫ్‌లో వాణిజ్యపంటలైన తెల్లబంగారానిదే పైచేయిగా నిలిచింది. పత్తి క్వింటాలు రూ.6వేలకు పైగా ధర.. దిగుబడులు ఆశాజనకంగా రావడంతో రైతులు కొంత ఉపశమనం పొందారు. ఈఏడాది అదే ఉత్సాహంతో పత్తి సాగుకు రైతులు మొగ్గుచూపారు. సాధారణ సాగు 2,08,221 హెక్టార్లు కాగా ఇప్పటి వరకు 1,97,699 హెక్టార్లలో అనగా 95 శాతం సాగయ్యింది. గత ఏడాదికంటే ఇది 6,000 హెక్టార్లలో అధికం.

☛ పత్తి తర్వాత వేరుసెనగ సాగులో రెండో స్థానంలో నిలిచింది. సాధారణ సాగు 1,10,124 హెక్టార్లు కాగా 70,132, మొక్కజొన్న 31,399 హెక్టార్ల సాధారణ సాగు కాగా 28,448, మినుములు 5,521 హెక్టార్ల సాధారణ సాగు కాగా 11,001, ఆముదం 35,731 హెక్టార్ల సాధారణ సాగు కాగా 9,341హెక్టార్లలో సాగైంది.

ప్రత్యామ్నాయ సాగు ప్రణాళికలు ఇలా..

జిల్లాలో 2,29,950 హెక్టార్లలో పంటల సాగు చేయలేదు. ఇందులో 1.52 లక్షల హెక్టార్లలో నల్లరేగడి నేలలు ఉండగా, మిగిలిన 77,249 హెక్టార్లలో ఎర్రనేలలు ఉన్నాయి. ఎర్రనేలల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని జులై చివరి మాసంలోనే శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు ప్రణాళికలు తయారు చేశారు. ఈ ప్రత్యామ్నాయ ప్రణాళికలను రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనరేట్‌కు పంపారు. 32,850 హెక్టార్ల ఎర్రనేలల్లో ప్రత్యామ్నాయ పంటలను రైతులతో సాగు చేయిస్తామని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. రైతులకు సూచనలు ఇచ్చే వారే కరవయ్యారు.

స్వల్పకాలిక పంటలను సాగు చేయాలి

– డా.గోపాల్‌రెడ్డి, నంద్యాల ఆర్ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త

వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రస్తుతం స్వల్పకాలిక పంటలను మాత్రమే సాగుచేయాలి. పత్తి, వేరుసెనగ పంటలు సాగు చేయడంతో ఎలాంటి ప్రయోజనం లేదు. ఎర్రనేలల్లో మినుములు, పెసలు, కొర్ర, జొన్న, ఉలవలు, పొద్దుతిరుగుడు సాగుకు ప్రస్తుతం అనుకూల పరిస్థితులు ఉన్నాయి. తేమశాతం తక్కువగా ఉన్నప్పటికీ ఈ పంటలు చేతికి అందే అవకాశం ఉంది. రైతులకు పెట్టుబడి భారం తగ్గుతుంది. వరిలో అగ్గి తెగులు, మెడ విరుపు తెగుళ్లను తట్టుకొనే నంద్యాల సోనా రకాలను మాత్రమే సాగు చేసుకోవాలి.

32,850 హెక్టార్లలో ప్రత్యామ్నాయ పంటలు

– ఉమామహేశ్వరమ్మ, జేడీ, వ్యవసాయశాఖ

జిల్లాలో ఈ ఖరీఫ్‌లో 77,249 హెక్టార్ల ఎర్రనేలల్లో పంటలు సాగు చేయలేదు. అందులో 32,850 హెక్టార్లలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు ప్రణాళికలను తయారు చేయడంతో పాటు బెట్ట పరిస్థితులను తట్టుకొనే మేలురకం పంటరకాలు, విత్తనం ఎంపిక, అవసరమైన విత్తనాలు అవసరమని రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనరేట్‌కు నివేదికలు పంపాం. అక్కడి నుంచి అనుమతులు రావాల్సి ఉంది.

ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రణాళిక ఇలా..

పంట	విత్తన రకం	విత్తనం (క్విం)	విస్తీర్ణం(హె)
కంది	పీఆర్‌జీ-158,	247.01	2471
	ఐసీపీఎల్-85063,87119	----	--6
మినుములు	పీయు 31	284	1220
సజ్జ	ఐసీటీపీ 8203	226.7	4533
పెసలు	ఎల్‌జీజీ 460	25	125
పొద్దుతిరుగుడు	ఎన్‌డీఎస్‌హెచ్ 1,	103	2051
	(కేబీఎస్‌హెచ్ 1, డీఆర్ఎస్‌హెచ్ 1, కేబీఎస్‌హెచ్ 44)		
జొన్న	సీఎస్‌హెచ్ 9,12,13,14	1711	17105
కొర్ర	ఎస్ఐఏ 3085	151.05	3022
మొక్కజొన్న	కేహెచ్ 510,	328	1640
	డీహెచ్‌ఎం 115		
ఉలవలు	లోకల్ వెరైటీ	136.66	683.3
మొత్తం	-------	**3212.96**	**32,850**

ఆలయ ప్రవేశం అడ్డగింత

☛ చిరుమాన్‌దొడ్డిలో ఉద్రిక్తత ☛ పోలీసుల లాఠీఛార్జి


గ్రామస్థులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

చిరుమాన్‌దొడ్డి (ఆస్పరి), న్యూస్‌టుడే : సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా కొందరిలో మాత్రం మార్పే రావడం లేదు. అంటరానితనం నేరమని ఘోషిస్తున్నా.. చట్టాలు కఠినతరంగా ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదు. రెండు గ్లాసుల పద్ధతి రూపుమాపడం.. దళితుల ఆలయాల ప్రవేశానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ అక్కడక్కడా ఆటంకాలు కలుగుతూనే ఉన్నాయి. మండల పరిధిలోని చిరుమాన్‌దొడ్డి గ్రామంలో ఆంజనేయ, ఈశ్వరస్వామి ఆలయాల్లో ధ్వజస్తంభ ప్రతిష్ఠ శనివారం జరిగింది. సాయంత్రం గ్రామానికి చెందిన దళిత మహిళలు ఒడిబియ్యం తీసుకొని ఆలయానికి రాగా కొందరు అడ్డుచెప్పడంతో వారు ఎస్సై వెంకటరమణకు సమస్యను విన్నవించారు. ఆదివారం ఆలూరు సీఐ గౌస్, ఎస్సై వెంకటరమణకు సమస్యను విన్నవించగా స్పందించిన వారు గ్రామ పెద్దలను పోలీసుస్టేషన్‌కు పిలిపించారు. ఇంతలోనే అగ్రవర్ణాలకు చెందిన పలువురు ఆలయం వద్ద చేరుకున్నారు. సీఐ, ఎస్సై, గ్రామ పెద్దలు కలసి ఆలయానికి చేరుకుని జనంతో మాట్లాడేందుకు ప్రయత్నించగా పరిస్థితి అదుపుతప్పి ఉద్రిక్తత చోటుచేసుకుంది. వెంటనే పోలీసులు లాఠీఛార్జి చేశారు. విషయాన్ని ఆదోని డీఎస్పీ శ్రీనివాసరావుకు తెలపగా ఆయన అక్కడికి చేరుకుని ఇరువర్గాలతో మాట్లాడి వారికి మంత్రణం చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆలూరు, ఆదోని సీఐ గౌస్, ప్రసాద్, ఎస్సైలు వెంకటరమణ, మారుతి, ధనుంజయ, కృష్ణమూర్తి, 30 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు.

వలస ఓట్ల వడపోత

(మొదటిపేజీ తరువాయి) తేలిపోతుంది. ఈసారి ఎన్నిక ప్రతిష్టాత్మకం కావడంతో డబ్బులు కూడా అధికంగా ముట్టచెబుతారని వేలల్లో ఇతర ప్రాంతాల వారు దరఖాస్తు చేసుకోగా వాటిని క్షేత్రస్థాయి పరిశీలనతో తిప్పికొట్టడంతో గత అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే 23,884 ఓట్లు తగ్గాయి.

☛ నంద్యాల పట్టణాన్నే పరిశీలిస్తే గత అసెంబ్లీ ఎన్నికలు, పురపాలక ఎన్నికల్లో పట్టణంలో 1,53,068 మంది ఓటర్లు ఉండగా వడపోత, పకడ్బందీ పరిశీలనతో ప్రస్తుతం పట్టణంలోని ఓటర్ల సంఖ్య 10,380 తగ్గింది. ప్రస్తుతం పట్టణంలో 1,42,688 మంది ఓటర్లు ఉన్నారు.

- ☛ **2004: 2,08,311**
- ☛ **2009: 2,08,261**
- ☛ **2014: 2,42,742**
- ☛ **ప్రస్తుత ఓటర్లు : 2,18,858**

☛ నియోజకవర్గంలో ఈ ఏడాది జనవరి నాటికి 2,09,862 మంది ఓటర్లు ఉన్నట్లు గుర్తించగా దీంతోపాటు అదనంగా మరో 16,378 దరఖాస్తులు రావడంతో అనుమానం వచ్చిన అధికారులు ఇంటింటి తనిఖీలు నిర్వహించారు. దీంతో బోగస్ ఓట్లకు తెర పడింది.

బిల్లులు 'గుత్త'గా.. విద్యార్థులకు కష్టంగా!

● పాఠశాలల్లో నిరుపయోగంగా మరుగుదొడ్లు ● నెరవేరని అధికారుల హామీలు
● పలు ప్రాంతాల్లో వేధిస్తున్న నీటి కొరత ● గుత్తేదారులకు మాత్రం బిల్లుల చెల్లింపు


బిలేహాలు ప్రాథమికోన్నత పాఠశాలలో శౌచాలయం వద్ద బారులు తీరిన విద్యార్థులు

విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి. తాగునీరు, తరగతి గదులు, మరుగుదొడ్లు వంటివి ఏర్పాటుచేయాలి. విద్యార్థులు సాఫీగా చదువుకొనేందుకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలి. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పరిస్థితి దయనీయమే. జిల్లాలోని పలు ప్రాంతాల్లో సౌకర్యాలు అంతంతమాత్రమే. ముఖ్యంగా శౌచాలయాల పరిస్థితి దయనీయంగా ఉంది. పలు విద్యాలయాల్లో రూ.లక్షలు వెచ్చించి నిర్మించినా నీటి వసతి కానరావడం లేదు. చివరికి విద్యార్థులు ఆరుబయట ప్రదేశాలను ఆశ్రయించాల్సి వస్తోంది. గుత్తేదారులకు మాత్రం బిల్లులు చేసిన అధికారులు విద్యార్థుల కష్టాలు పట్టించుకోవడం లేదు.

న్యూస్‌టుడే-ఆలూరు పట్టణం, ఆస్పరి

జిల్లాలో మొత్తం 2,978 పాఠశాలలు ఉన్నాయి. లక్షలాది మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి మరుగుదొడ్లను నిర్మించింది. ఇంతవరకు బాగానే ఉన్నా అధికారుల్లో ప్రణాళిక లోపించింది. అసలు నీటి వసతిని పరిశీలించకుండానే నిర్మించి చేతులు దులిపేసుకొన్నారు. ఫలితంగా సగానికి పైగా విద్యాలయాల్లో శౌచాలయాలు నిరుపయోగంగా మారాయి. ప్రధానంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో నీటి ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయి.

నిర్మించి.. వృథాగా వదిలేసి..

స్వచ్ఛభారత్ కింద పాఠశాలల్లో అధునాతనరీతిలో మరుగుదొడ్లు నిర్మిచారు. ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వచ్ఛభారత్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గ్రామాల్లో నివసించే ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలంటూ అవగాహన కల్పిస్తున్నారు. మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వమే నిధులు మంజూరు చేస్తోంది. ప్రజలు సైతం శౌచాలయాలు ఏర్పాటుచేసుకొనేందుకు ముందుకు వస్తున్నారు. కానీ విద్యాలయాల్లో మాత్రం స్వచ్ఛభారత్ కానరావడం లేదు. పలు ప్రాంతాల్లోని పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించేందుకు రూ.లక్షలు వెచ్చించారు. ఇవి గుత్తేదారులకు పెద్దఎత్తున నిధులు మిగిల్చింది. విద్యార్థులకు మాత్రం ఉపయోగం లేకుండా పోయింది. నీటి సదుపాయానికితోడు మరుగుదొడ్ల నిర్వహణ ప్రధానోపాధ్యాయులకు భారంగా మారింది. వీటిని శుభ్రం చేయాలంటే తప్పనిసరిగా ప్రత్యేకించి ఇద్దరు ఉండాలి. గతేడాది ప్రభుత్వం వీటి శుభ్రతకు పాఠశాలకు ఒకరి చొప్పున నియమించింది. పలు ప్రాంతాల్లో నీటి వసతి లేకపోయినా నియమించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

చెడిపోయిన చేతిపంపులు

విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత చేతులను శుభ్రం చేసుకోవడంతోపాటు మరుగుదొడ్ల వినియోగం కోసం కొన్ని పాఠశాలల్లో చేతిపంపులను ఏర్పాటు చేశారు. జిల్లాలో 80 శాతానికిపైగా విద్యాలయాల్లో అప్పట్లో చేతిపంపుల సదుపాయం కల్పించారు. కొన్ని ప్రాంతాల్లో చేతిపంపులు చెడిపోయి వృథాగా మారాయి. మరోవైపు తీవ్ర కరవు పరిస్థితుల నేపథ్యంలో వర్షాలు పడకపోవడంతో భూగర్భజలాలు అడుగంటి చాలా చేతిపంపుల్లో చుక్కనీరు రావడం లేదు. ఫలితంగా విద్యార్థులు అటు తాగునీటికి.. ఇటు బహిర్భూమికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నీటికి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో చాలా పాఠశాలల్లో కుళాయిలు సైతం ఏర్పాటు చేశారు. వీటికి నీటి సరఫరా ఎప్పుడు జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

నీటి సరఫరాకు చర్యలు

– తాహెరాసుల్తానా, జిల్లా విద్యాశాఖాధికారిణి

పాఠశాలల్లో నీటి ఇబ్బందులు తీర్చేందుకు చర్యలు చేపట్టాం. దీనిపై కలెక్టర్ సైతం ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని 80 శాతం విద్యాలయాల్లో గతంలో చేతిపంపులు ఏర్పాటు చేశారు. అందులో కొన్ని చెడిపోయాయి. వీటికి మరమ్మతులు చేయించాల్సిన బాధ్యత ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై ఉంది. ఇప్పటికీ నీటి సదుపాయం లేని పాఠశాలలు ఉంటే సర్పంచి, మండలంలోని ఈవోఆర్డీలను కలసి సమస్యను వివరించాలి. పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకురావాలని మండల విద్యాధికారులకు ఆదేశించాం.



నీటి సదుపాయం లేకపోయినా..

ఈ చిత్రంలో మూతపడిన మరుగుదొడ్లు ఆలూరు మండలం అరికెర తండా ప్రాథమిక పాఠశాలకు సంబంధించినవి. ఇక్కడ మొత్తం 60 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. విద్యాలయానికి ఎలాంటి నీటి సదుపాయం లేకపోయినా అప్పట్లో శౌచాలయాలను నిర్మించారు. ఫలితంగా ఇవి వృథాగా మారాయి. చివరికి విద్యార్థులు బహిర్భూమి కోసం ఆరుబయట ప్రదేశాలను ఆశ్రయించాల్సి వస్తోంది. మరోవైపు ఇవి వినియోగంలోకి లేకపోవడంతో శిథిలావస్థకు చేరాయి. మండలంలోని చాలా ప్రాంతాల్లో ఎలాంటి నీటివసతి లేకపోయినా మరుగుదొడ్లు నిర్మించడంతో నిరుపయోగంగా మారాయి.



రూ.లక్షలు పోసి..

ఇది బేతంచర్ల మండలం రుద్రవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల. ఇక్కడ 102 మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. పాఠశాలలో నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పిల్లలు మరుగుదొడ్లను వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. ఫలితంగా విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారింది. మరోవైపు మధ్యాహ్న భోజన సమయంలో ఇంటి నుంచే సీసాల్లో నీరు తెచ్చుకుని తాగుతున్నారు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించినా ఎలాంటి ఉపయోగం లేకపోయిందని విద్యార్థులు, ఉపాధ్యాయులు వాపోతున్నారు.

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

కొన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దాతల సహకారంతో ట్యాకర్ల ద్వారా నీటిని తెప్పించుకుంటున్నారు. ఆ నీరు కేవలం మధ్యాహ్న భోజన నిర్వాహకులు వంట వండేందుకు, విద్యార్థులు తాగేందుకు సరిపోతోంది. అత్యవసరమైతే తప్ప ఈ నీటిని మరుగుదొడ్లకు వినియోగించడం లేదు. నీటి సమస్య ఇంత తీవ్రంగా ఉన్నప్పటికీ పాలకులు, అధికారులు పట్టించుకోవడంలేదు.

✦ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించింది. సర్వశిక్ష అభియాన్ కింద వీటిని ఏర్పాటుచేస్తున్నారు. ఒక్కో పాఠశాలకు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు పెడుతున్నారు. ఈ నిధులన్నీ నీళ్ల పాలవుతున్నాయి. పాఠశాలల్లో నీటి సదుపాయం ఉందా? లేదా? అన్న విషయం తెలుసుకోకుండానే నిర్మించేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.


ఆలూరులోని ప్రాథమిక పాఠశాలలో ట్యాంకు ద్వారా నీటి సరఫరా

ముగిసిన పూలదండల కార్యక్రమం

☛ నలిగిన రెండు దండలు

నల్లచెలిమల (దేవనకొండ), న్యూస్‌టుడే : పంటల దేవుడి ప్రత్యేక పూజలు ఆదివారం ముగిశాయి. మండలంలోని నల్లచెలిమల గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి పూల దండల కార్యక్రమాన్ని జరిపారు. శనివారం అర్ధరాత్రి పూల దండలు బయటకు రాగా ఆలయ అర్చకులు ఆదివారం ఉదయం వీటిని ప్రజలకు చూపించారు. పంటల భవిష్యత్తుపై అందరూ ఉత్కంఠగా ఎదురు చూశారు. అర్చకులు మాట్లాడుతూ కొండ చరియల్లో మూడు గన్నేరు పూల దండలు పెట్టగా వాటిల్లో రెండు దండలు నలిగిపోయాయని తెలిపారు. మొదటి రెండు దండలు నలగడంతో ఎర్రనేలల్లో వేసిన పంటల్లో ఆశించినమేర దిగుబడి రాదని చెప్పారు. మూడో దండ పర్వాలేదని.. రబీ, నల్లరేగడిలో సాగు చేసే పంటలకు మేలన్నారు. గత నాలుగేళ్లుగా తీవ్ర వర్షాభావంతో రైతులు నష్టపోయారు. ఈ ఏడాది సైతం ఇలానే ఉందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.


విశేష అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి


పూల దండలు చూపిస్తున్న అర్చకుడు

శ్రీశైలంలో నీటిమట్టం 778.40 అడుగులు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయంలో ఆదివారం నీటిమట్టం 778.40 అడుగుల వద్ద నీటి నిల్వ సామర్థ్యం 19.7750 టీఎంసీలుగా ఉంది. 24 గంటల వ్యవధిలో జలాశయంలో 54 కూసెక్కుల నీరు ఆవిరైంది. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి ఇంకా నీటి ప్రవాహం ఏర్పడలేదు. స్థానికంగా ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 33, కనిష్ఠంగా 25 డిగ్రీలుగా నమోదయ్యాయి.

శ్రీశైలం

నిత్యావసర వస్తువుల ధరలు (కిలో రూ.లలో)

ఆత్మకూరు పట్టణం: సోనామసూరి బియ్యం 50, జొన్నలు 26, పామాయిల్ 64, వేరుశనగ నూనె 110, చక్కెర, 52, కందిబేడలు 58, తాండూరు బేడలు 70, శనగబేడలు 90, ఉప్మారవ్వ 40, బాంబేరవ్వ 38, మైదాపిండి 32, గోధుమపిండి 28, పప్పులు 90, వేరుశనగ విత్తనాలు 100, బెల్లం 54, కొబ్బెర 160, ధనియాలు 140, చింతపండు 160, వెల్లుల్లి 80, మినప బేడలు 100.

నేడు శ్రీశైలంలో గోకులాష్టమి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఆలయ ప్రాంగణంలో గోపూజ జరుగనుంది. ఈ సందర్భంగా ఉదయం 9.30 గంటలకు త్రిఫల వృక్షం వద్ద 11 గోవులకు, 11 గోవత్సవములకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించనున్నారు. వేద సంస్కృతిలో విశేష స్థానం ఉన్న దృష్ట్యా ఉన్న నేపథ్యంలో ఈ విశేష పూజలు జరగనున్నాయి.

తెరపై ఈనాడు

లక్ష్మీరంగా: నేనే రాజు నేనే మంత్రి, **రంగమహల్:** జయ జానకి నాయక, **షిర్డీసాయి:** లై

కూరగాయల ధరలు

(ఆదివారం, కిలో రూ.లలో): టమోటా 60, పచ్చిమిర్చి 40, వంకాయ 30, బెండకాయ 30, ఉల్లిగడ్డ 40, క్యారెట్ 40, బీట్‌రూట్ 40, చౌళికాయ 30, కాలిఫ్లవర్ 50, బీన్స్ 120, బీరకాయ 30, కాకరకాయ 40, నిమ్మకాయలు వంద 200, అల్లం 60, చిక్కుడు 60, ముల్లంగి 50, దొండకాయ 30, బంగాళాదుంప 30

మాంసం ధరలు

(కిలో రూ.లలో) కోడిమాంసం 140, తోలుతీసిన కోడి మాంసం 160, పొట్టేలు మాంసం 450, చేపలు 80, కోడి గుడ్లు వంద రూ.400

పోలీసుల నంబర్లు

సుప్రజ- డీఎస్పీ- 94407 95566
కృష్ణయ్య- సీఐ- 94407 95556
వెంకటసుబ్బయ్య- ఎస్సై- 99122 13227
లోకేష్ కుమార్- ఎస్సై- 94407 95557
అత్యవసర ఫోన్ నంబరు: 100

ఓంకారంలో భక్తుల రద్దీ

బండి ఆత్మకూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఓంకారం పుణ్యక్షేత్రం ఆదివారం కళకళలాడింది. వరుస సెలవులు రావడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి తరలివచ్చారు. వారంతా గంగా ఉమాసమేత సిద్దేశ్వరస్వామి వారిని ముందుగా దర్శించుకొన్నారు. ఆలయ పూజారి విశ్వేశ్వరయ్య స్వామి అమ్మవార్లకు వివిధ పూజా కార్యక్రమాలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాశిరెడ్డినాయన్న అన్నసత్రం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నేడు కృష్ణాష్టమి వేడుకలు

బండి ఆత్మకూరులోని లక్ష్మీ జనార్దన స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు చిదంబరరావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు. గ్రామంలో భక్తులు పూజాకార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు.



పడిపోయిన మొక్కలతో రైతు కిరణ్

పంటలు.. పందుల పాలు

★ మొక్కజొన్నపై గుంపులుగా దాడులు
★ వందల ఎకరాల్లో కూలుతున్న మొక్కలు
★ నష్టపరిహారం పంపిణీలో ఆలస్యం

మొక్కజొన్న పంట ధ్వంసం

ఈ చిత్రంలో మొక్కజొన్న మొక్కల నడుమ నిలిచిన రైతు పేరు కిరణ్. మండలంలోని కరివేన గ్రామానికి చెందిన రైతు. రెండు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశాడు. పంట కంకిదశకు చేరుకుంది. నాలుగు రోజుల క్రితం పంటపై అడవి పందులు మూకుమ్మడిగా దాడులు నిర్వహించాయని రైతు చెబుతున్నాడు. పందుల దాడిలో సుమారు ఎకరా పొలంలో మొక్కలు, కంకులు నాశనమయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. రెండెకరాల పంటకు పెట్టుబడి కోసం రూ.20 వేల వరకు ఖర్చు చేశానని వివరిస్తున్నాడు. పందుల బెడదతో వందల మంది రైతులు ఆర్థికంగా, మానసికంగా వేదన చెందుతున్నారు.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: దేశానికి వెన్నెముకలాంటి రైతు సొంత కష్టాన్ని నమ్ముకుని ఏటా పంటలు సాగు ప్రారంభిస్తున్నాడు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న పంట వేసినప్పటి నుంచి అరకొరగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు మొక్కజొన్న పంట కంకి దశకు చేరుకుంది. కంకి దశకు చేరుకున్న మొక్కజొన్న పంటకు అడవి పందుల బెడద పట్టుకుంది. మూకుమ్మడిగా పంటలపై దాడులు చేస్తూ పంటలను నాశనం చేస్తున్నాయి. రూ.వేలు పెట్టుబడులు పెట్టి పంట దశకు చేరిన మొక్కలు పందుల పాలు కావటంతో మనోవేదనకు గురవుతున్నారు. పంటలను పందుల బారి నుంచి తప్పించుకునే చర్యలతో రైతులపై మరింత ఆర్థిక భారం పెరుగుతుంది.

హాని కలిగిస్తే.. కేసులు

అడవి పందులకు చిన్న హాని కలిగించినా వన్యప్రాణి చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు అమలు చేస్తున్నారు. కేసులు నమోదు చేస్తుండటంతో రైతులు భయపడుతున్నారు. అటవీశాఖ ప్రొటెక్షన్ వాచర్లు, గార్డులు, అధికారులు అటవీ సమీప పొలాల్లో తిరుగుతూ పందుల నివారణకు రైతులు తీసుకుంటున్న చర్యలను ఆరా తీస్తున్నారు. పంట పొలానికి రక్షణ కోసం విద్యుత్తు కంచెలు, ఇనుప కంచెలు వేయరాదని చెబుతున్నారు. పొలంలోకి వచ్చిన వాటిని బెదిరించటానికి టపాసులు కాల్చటం, బృందంగా చేరి పెద్దగా అరుస్తూ శబ్దం చేస్తున్నా అవి బెదరటంలేదంటూ రైతులు వాపోతున్నారు.

నామమాత్రంగా నష్టపరిహారం

అడవి పందుల దాడిలో శిథిలమైన మొక్కజొన్న పంటలకు అటవీశాఖ నష్టపరిహారం చెల్లిస్తోంది. ఒక ఎకరా మొక్కజొన్న నష్టపోతే రూ.6 వేలు ఇస్తున్నారు. ఒక ఎకరా పంటకు రూ.పది నుంచి రూ.15 వేల వరకు పెట్టుబడులు పెడుతున్నామని రైతులు చెబుతున్నారు. పంటలకు నష్టపరిహారం చెల్లించే బాధ్యత రెవెన్యూ, వ్యవసాయశాఖ, అటవీశాఖలపై ఆధారపడి ఉంది. మూడు శాఖల అధికారులు నష్టం జరిగిన పొలాన్ని పరిశీలించి, నివేదికలు తయారు చేస్తారు. అటవీశాఖ నిబంధనల ప్రకారం పంట నష్టపరిహారం చెల్లిస్తే రూ.వందల్లో మాత్రమే రైతు దరి చేరుతోంది. మూడు శాఖల నివేదికలు పూర్తయ్యే సరికి ఏడాది గడుస్తుంది. పందుల నుంచి పంటను రక్షించేందుకు చీరలు ఏర్పాటు చేసుకోవటానికి రూ.2 వేలు ఖర్చు చేస్తున్నారు.

పంట ధ్వంసం

ఆత్మకూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు, కొత్తపల్లి మండలాల్లో మొక్కజొన్న పంటపై అడవి పందుల దాడులు అధికమయ్యాయి. మొక్కజొన్న పంట కంకి దశకు చేరుకుంది. లేతగా ఉన్న కంకిని తిన టానికి అడవి పందులు మూకుమ్మడిగా దాడులు చేస్తున్నాయి. నల్లమల అరణ్యం సమీపంలో ఉండటంతో వందల సంఖ్యలో పొలంలోకి వచ్చిన పందులు పంట పూర్తయ్యే వరకు అక్కడే నివాసం ఏర్పరుచుకుంటున్నాయి. అడవి పందులు మొక్కజొన్న కంకి కోసం మొక్కను నేలమట్టానికి పడగొడుతున్నాయి. కంకి దశకు చేరుకోనివి, తురాయి దశలో ఉన్న మొక్కలు కూడా నేలకొరుగుతున్నాయి.



పంట పొలాల్లోనే నివాసం

-ప్రసాదు, రైతు



అరణ్య సమీప గ్రామాలతోపాటు దూరంగా ఉన్న గ్రామాల్లోని పంట పొలాలపై అడవి పందులు మూకుమ్మడిగా దాడులు చేస్తున్నాయి. కంకి దశ ప్రారంభమయింది. కంకులు ముదురు దశకు చేరే వరకు పందుల బెడద తప్పదు. ఒక్కొక్క మందలో పది పందులు ఉంటున్నాయి. కొన్ని పందులు తన సంతానంతో పొలంలోనే ఆవాసం ఏర్పర్చుకుంటున్నాయి. పందులను బెదిరించినా, భయపెట్టినా రైతులపైకి దాడులకు దిగుతున్నాయి.

అధికారులు స్పందించాలి

-మౌలాలి, కరివేన



అడవి పందుల బెడద నుంచి పంటలను కాపాడటంపై అటవీశాఖ అధికారులు స్పందించాలి. పంటలపైకి పందులు రాకుండా గుంతలు తవ్వటం, కంచెలు నిర్మించాలి. పొలంలోకి వచ్చిన పందులను బెదిరించినా, శబ్దాలు చేసినా వెళ్లటం లేదు. అడవి పందులు దాడి చేసిన పంట పొలాల్లో అధికారులు పర్యటించి పరిస్థితి తెలుసుకోవాలి. పందుల బెడద నుంచి తప్పించి రైతులను ఆదుకోవాలి.

కళ్లెదుటే పంట నాశనం -మగ్బుల్, రైతు.



నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పంట వేశాను. ఒక పక్క వర్షం లేక, మరో పక్క పందుల బెడదతో ఇబ్బందులు పడుతున్నాము. కంకి దశకు చేరిన పంట కళ్లెదుటే నాశనమవుతున్నా ఏమి చేయలేకున్నాము. ఇంట్లో పిల్లలు అడిగినా ఒక్క కంకి తెంచటం లేదు. పందుల బెడద తప్పించటానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించటం లేదు. పంట నాశనమవటంతో నష్టాలపాలవుతున్నాం.

నష్టపరిహారం చెల్లించాలి -భక్తుడు, ఆత్మకూరు



పందుల దాడుల వల్ల రెండు ఎకరాల్లో సగం పంట నష్టపోయాను. నష్టపరిహారం చెల్లింపుపై అధికారులు దృష్టిసారించాలి. నష్టపరిహారం పెంచి వెంటనే చేతికందేలా చూడాలి. ఖరీఫ్‌లో పంట నష్టపోయినా పరిహారం వెంటనే మంజూరు చేస్తే రబీ పంటల పెట్టుబడులకు వినియోగించుకోవచ్చు. పంట కోసం చేసిన అప్పులైనా చెల్లించవచ్చు.



రహదారిలోని గోతులు పూడ్చేందుకు తోలిన మట్టి

రహదారికి మరమ్మతులు

బండి ఆత్మకూరు, న్యూస్‌టుడే: బండి ఆత్మకూరు బస్టాండ్‌లో నంద్యాల- ఆత్మకూరు ప్రధాన రహదారికి ఇరువైపులా గోతులు ఏర్పడ్డాయి. ఈ విషయమై ఈనాడు మినీలో ప్రమురితమైన కథనానికి సర్పంచి లలితమ్మ స్పందించారు. ఈ మేరకు ఆదివారం గోతులు పూడ్చేందుకు మొరుసు తోలించి చదును చేశారు. రాకపోకలకు ఇబ్బంది తప్పిందని ప్రయాణికులు, గ్రామస్థులు అంటున్నారు.

24 గంటల వైద్య సలహాలకు 104కు ఫోన్ చేయండి

వివిధ పథకాలకు రూ.36 వేల విరాళం

మహానంది, న్యూస్‌టుడే: మహానంది దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానం, శాశ్వత అభిషేకాలు, గోపూజ వంటి పలు రకాల పథకాలకు పలువురు భక్తులు ఆదివారం సుమారు రూ.36 వేల విరాళాలు సమర్పించారు. మహారాష్ట్రలోని పర్భని జిల్లాకు చెందిన హనుమాన్ మదలాల్ ముదాడ, సురేఖ దంపతులు నిత్యాన్నదాన పథకానికి రూ.11 వేల నగదు అర్చకులు మామిళ్లపల్లి నాగేంద్ర, ప్రొటోకాల్ ఇన్‌స్పెక్టర్ సురేంద్రనాథరెడ్డి, కౌంటర్ బాధ్యులు మురళీలకు అందజేశారు. దేవస్థానం తరఫున గుర్తింపు బాండు, తీర్థప్రసాదాలను దాతలకు అందజేసి సత్కరించారు.



అన్నదానానికి విరాళం ఇస్తున్న భక్తులు

తండాలను పంచాయతీలుగా గుర్తించాలి

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: ఐదు వందల జనాభా ఉన్న తండాలను, గూడెలను పంచాయతీలుగా గుర్తించాలని గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి రాములు అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఆయన అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. గిరిజనుల ఉపాధి కల్పనకు బ్యాంకులతో సంబంధ లేకుండా ఐటీడీఏనే అవసర మైన రుణాలు అందజేయాలని డిమాండు చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా కె.మల్లికార్జున, ప్రధాన కార్యదర్శిగా కె.ఆంజనేయులు, కోశాధికారిగా ఎన్.జ్యోతినందయ్యలు నియమితులయ్యారు. గిరిజనుల అభివృద్ధికి కార్యవర్గ సభ్యులంతా కృషిచేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి రాములు

శ్రీశైలం

గ్రామాల్లో గంటలకొద్దీ విద్యుత్తు కోతలు

మహానంది, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం నుంచి గంటలకొద్దీ విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు కలిగాయి. నంద్యాలలోని 220 కేవీలో సమస్య ఏర్పడటంతో మహానంది, బుక్కాపురం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని గ్రామాల్లో అంధకారం రాజ్యమేలింది. బుక్కాపురం గ్రామపరిసరాల్లోని 3 విద్యుత్తు స్తంభాలకున్న తీగలు తగులుకొని ఉండటాన్ని గమనించారు. వాటిని సరిచేయడానికి సిబ్బందికి చాలాసమయం పట్టింది..

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

పేరుకు పైస్థాయి.. సేవలు కిందిస్థాయి

★ వైద్యుల కొరతతో అందని సేవలు


ప్రారంభానికి నోచుకోక శిథిలమైన భవనాలు

వెలుగోడు, న్యూస్‌టుడే: మండలంలోని వేల్పనూరుకు ఓ ప్రత్యేకత ఉంది. ఆ గ్రామం పలువురి ఎమ్మెల్యేలను, ఐఏఎస్‌తో పాటు పలువురు అధికారులను అందించింది. గ్రామంలో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం సుమారు 20 ఏళ్ల క్రితమే 30 పడకల ఆసుపత్రిని నిర్మించింది. అప్పట్లోనే ఆ భవనాలకు సుమారు రూ.20 లక్షలు వెచ్చించారు. అయితే నిర్మించిన ఆ భవనాలను గుత్తేదారు వైద్యాధికారులకు అప్పజెప్పలేదు. దీంతో ఆ భవనాల్లో నేటికి వైద్య సేవలు అందించడం లేదు. అది కాస్త శిథిలమై ఎందుకు పనికిరాని విధంగా తయారయ్యాయి. ఇక పాత భవనాల్లోనే వైద్య సేవలు అందిస్తున్నారు.

సిబ్బంది ఇలా..

వేల్పనూరు ఆసుపత్రికి నలుగురు వైద్యులు, ఒక కంటి వైద్య నిపుణులు, నలుగురు స్టాఫ్‌నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఆరుగురు క్షేత్ర సహాయకులు ఉన్నారు. ఇటీవల వరకు డిప్యూటేషన్‌ల పేరిట పలు ప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తున్నారు. దీంతో కేవలం దంతవైద్య నిపుణురాలు శ్రీలత వైద్య సేవలు అందించేవారు. ప్రస్తుతం డిప్యూటేషన్‌లో ఉన్న గోపాల్ నాయక్‌ను రెగ్యులర్ వైద్యాధికారిగా అధికారులు నియమించారు. నలుగురు వైద్యాధికారులు ఉండాల్సి ఉండగా వైద్యురాలు మంజూష దీర్ఘకాలిక సెలవులో ఉన్నారు. మరో వైద్యురాలు ప్రభావతి పీజీ చేసేందుకు వెళ్లారు. దీంతో వైద్య సేవలు అంతంతమాత్రమే అందుతున్నాయి.


వేల్పనూరులోని పైస్థాయి ఆసుపత్రి ఇదే

సమస్యలు ఇవి..

- ★ నూతనంగా నిర్మించిన భవనాలు ప్రారంభానికి నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి.
- ★ ప్రస్తుత ఆసుపత్రి భవనాలు చినుకు పడితే చాలు వర్షానికి తడిచి ముద్దవుతున్నాయి.
- ★ భవనం పైకప్పు పెచ్చులు ఊడిపడుతూ ప్రమాదకరంగా మారుతుంది.
- ★ ఆసుపత్రి భవనం ముందుభాగం గోడ కూలిపోయింది.
- ★ కాన్పుల గది నిరుపయోగంగా మారింది.
- ★ ఆసుపత్రి భవనానికి రక్షణ కరవైంది.

వైద్యులను నియమించాలి

-విజయ్, వేల్పనూరు



మండల కేంద్రమైన వెలుగోడు తర్వాత జనాభా ఉన్న పెద్ద గ్రామాల్లో వేల్పనూరు ఒకటి. గ్రామంలో పైస్థాయి ఆసుపత్రి ఉన్నప్పటికీ వైద్యుల కొరతతో వైద్య సేవలు అంతంతమాత్రమే అందుతున్నాయి. వైద్యులను నియమించి ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్యసేవలు అందించాలి.

ఉన్నతాధికారులకు తెలియజేశాం

-గోపాల్‌నాయక్, వైద్యాధికారి

ఆసుపత్రిలోని సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేశాం. వైద్యుల కొరత ఉన్నమాట వాస్తవమే. అయినా రోగులకు ఇబ్బంది లేకుండా ఉన్న వైద్యులం సేవలందిస్తున్నాం. అప్పట్లో నిర్మించిన భవనం ఇప్పటివరకు అందుబాటులోకి రాలేదు. నిర్వహణ కొరవడి అదీ బాగా పాడైంది. ఇప్పుడున్న భవనం వైద్యసేవలకు అనువుగా లేదు. పూర్తిస్థాయి సేవలందించాలంటే తగినంత వసతి, సిబ్బంది అవసరమే.


ఆసుపత్రిలో ఊడుతున్న పై పెచ్చులు


రోగికి నాడి చూస్తున్న దంతవైద్య నిపుణురాలు శ్రీదేవి

కృష్ణం వందే జగద్గురం



శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు తుర్ల పాటి సుబ్రమణ్యం చిత్రించిన కృష్ణం వందే జగద్గురుం వర్ణ చిత్రం ప్రజలను ఆకట్టుకొంటోంది. శ్రీకృష్ణుడు బాల్యంలో తనలోనే అన్ని లోకాలు ఉన్నట్టు నిదర్శనం చూపించారని, భగవద్గీత ద్వారా మానవుడు సమాజంలో ఎలా ప్రవర్తించాలే విషయాలను తెలియజేశారని, ప్రపంచానికి వ్యక్తిత్వ వికాసాన్ని తెలియజేసిన మొదటి జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్మ అని చిత్రకారుడు సుబ్రమణ్యం తెలిపారు. **-న్యూస్‌టుడే, బండి ఆత్మకూరు**


చిత్రకారుడు సుబ్రమణ్యం గీసిన శ్రీకృష్ణుని చిత్రం

ప్రభుత్వ స్థలాల ఆక్రమణ

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే: స్థానిక రెవెన్యూ కార్యాలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. మూడునెలల కిందట ఇలాగే ఆక్రమణ చేస్తుంటే రెవెన్యూ అధికారులు గుర్తించారు. స్థలం ఆక్రమించవద్దని హెచ్చరించారు. అప్పట్లో మూడు ఎకరాల వరకు ఆక్రమించుకున్న ఓ వ్యక్తి నుంచి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో ఇంటి స్థలం లేనివారు దరఖాస్తు చేసుకోమని రెవెన్యూ అధికారులు సూచించడంతో వెయ్యి దరఖాస్తులు వచ్చాయి. అయితే అది ఆచరణలో జాప్యం అవుతుండడంతో మళ్లీ ఆక్రమణల పర్వం ప్రారంభమైంది. ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం కోసం దాదాపు 10 మంది ఇంటి పునాదులు తీసుకుని రాళ్లతో కట్టడాలు చేసుకుంటున్నారు.

మంచినీటికి కష్టకాలం

జూపాడుబంగ్లా, న్యూస్‌టుడే: జూపాడుబంగ్లా, పగిడ్యాల మండలాలకు నీటిసరఫరా అందించే వేసవికుంటలు ఎండిపోయాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా కేసీకి నీళ్లు రాకపోవడంతో ఆ ప్రభావం తాగునీటి పథకాలపై పడింది. దీంతో రెండు మండలాల పరిధిలో 18 గ్రామాలకు నీటిసరఫరా చేసే లక్ష్మాపురం, 80బన్నూరు పథకాలు వెలవెలబోతున్నాయి. తర్తూరు, మండ్లెం గ్రామాలకు పూర్తిగా నీటిసరఫరా నిలిచిపోవడంతో ఫ్లోరైడ్ నీటినే తాగుతున్నారు. పారుమంచాల గ్రామంలో ఇటీవలే తాగునీటి ఇబ్బంది ఉండటంతో కోటవీధికి వేసవికుంట ద్వారా నీటిని అందించాలని రూ.లక్షతో పైపులైను ఏర్పాటు చేశారు. ఆదర్శ వసతిగృహానికి ఈ పథకం ద్వారా నీటిని అందించాలని పైపులైను ఏర్పాటు చేశారు. ముందుచూపులేకనే ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు అంటున్నారు.


ఎండిపోయిన వేసవికుంట

వర్షంలోనే వివాహం

మహానంది, న్యూస్‌టుడే: మహానంది దేవస్థానంలో ఆదివారం 8 వివాహాలు జరిగాయి. అయితే వర్షం పడడంతో కొంతమేర కష్టాలు తప్పలేదు. అయినా ఓ జంట వివాహం ఆ వర్షంలోనే పూర్తిచేశారు. పెళ్లి కోసం తెచ్చిన చీరను అడ్డు పెట్టి పురోహితులు నిర్ణీత సమయానికి పెళ్లితంతును మాంగల్యధారణతో ముగించారు. తలంబ్రాలను సైతం వధూవరులతో పోయించి వానదేవుని వానాశీస్సులతో కల్యాణం ఆనందంగా జరుపుకున్నారు.

కల్యాణ కష్టాలు మహానందిలో మామూలేనా...?

దక్షిణభారతదేశంలో సుప్రసిద్ధి గాంచిన వాటిలో మహానంది పుణ్యక్షేత్రం ఒకటి. ఇక్కడ యేటా వందల్లో పెళ్లిళ్లు జరుగుతుంటాయి. గతంలో ఒకరోజు 66 వివాహాలు జరిగిన దాఖలాలున్నాయి. అయితే నాటి నుంచి నేటి వరకు వివాహాలకు తగు సదుపాయాలు కల్పించడంలో దేవస్థానం విఫలమవుతోంది. అభివృద్ధి పేరుతో ఇతర పనులు దాతల సాయంతో చేయించగలిగారు గానీ, దేవస్థానం తరపున అనుకున్నంత రీతిలో పనులు సాగలేదు. ఎన్నేళ్ల గడిచినా వచ్చిన ఆదాయాన్ని జీతాలకు ఎక్కడ తక్కువైపోతుందోనంటూ నగదును ఫిక్సడ్ చేయడానికే ప్రయత్నిస్తుండటం గమనార్హం. దేవుని సన్నిధానంలో కల్యాణం జరుపుకోవాలన్న కోరికలను తీర్చడంలో దేవస్థానం చేపడుతున్న ప్రయత్నాలు ఇసుమంతైనా ముందుకు సాగడంలేదన్నది జగమెరిగిన సత్యం. ఇందుకు దేవస్థానం సిబ్బంది తెలిపే సమాధానం ఒక్కటే.... రాజకీయ నేతలు అడ్డంకులు కలిగించడమేనని...! దేవస్థానం ఉద్యోగుల ఆలోచనలకు, ప్రజాహితులకు పాలకమండలి ప్రతినిధులు సంపూర్ణ సహకారం అందించి ముందడుగు వేయడానికి విశేష కృషిచేయాలని పలువురు భక్తులు, యాత్రికులు, వధూవరుల బంధుమిత్రులు కోరుతున్నారు.


చీర అడ్డుపెట్టి కల్యాణం చేయిస్తున్న పురోహితులు

రహదారి ఇలా.. ప్రయాణించేదెలా!


రహదారి వెంట గుంతలు ఇలా

చినుకు పడితే చాలు ఆ రహదారిలో ప్రయాణించాలంటే సాహసం చేయాల్సిందే. వెలుగోడు నుంచి వేల్పనూరుకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. రహదారి వెంట గుంతలు ఏర్పడి వర్షం నీరు నిలిచి రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. అంతేకాకుండా బీటీ రోడ్డు పలు ప్రాంతాలలో కోతకు గురైంది. రాత్రి వేళల్లో ఆ గుంతల్లో పడి ప్రయాణికులు ప్రమాదం పాలైన సంఘటనలు కోకొల్లలు. కనీసం మరమ్మతులైనా చేపట్టి రహదారిని రాకపోకలకు వీలుగా చేయాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, వెలుగోడు


కోతకు గురై.. ప్రమాదకరంగా మరోచోట..

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

Sri క్యాండిల్స్: మైనపుఒత్తులు మీ ద్వారా తయారుచేయించి Byback తీసుకోబడును. రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73959 09546, 80561 01021.

అనంతపురంలో రన్నింగ్‌లో ఉన్న స్కూల్ కొరకు పెట్టుబడి పెట్టువారు కావలెను. ఖచ్చితమైన ఆదాయం, సురక్షితం. సంప్రదించండి. ✆ 7799600099.

మోను క్యాండిల్స్ నంద్యాల చెక్‌పోస్టు, కర్నూలు. ఇంట్లోనే ఉండి మైనపు వత్తులు తయారు చేసి రోజుకు 400-800 వరకు సంపాదించే అవకాశం అచ్చు, మైనం సప్లై చేయబడును. అగ్రిమెంట్ కలదు. ✆ 90595 81265.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెll 20 వేలు పైగా ఆll, బై బ్యాక్ అగ్రిమెంట్. సై్క ఇంజినీరింగ్ కంll, ఉప్పల్, HYD. ✆ 95738 47145.

EDUCATION

Ag BSc (హర్టికల్చర్) (ICAR కాలేజిస్స్ తమిళనాడు, మహారాష్ట్ర) MBBS, BDS, BHMS, BAMS ఆడ్మిషన్లకై సంప్ర:నంద్యాల. 88970 35679.

National Vocational Junior College, Tippanna Goud Complex, Yemmiganur, Lab Technician (MLT), Nursing (MP HWF) Opthalmic Technician (OT), Office Assistants HIP (OA), Accounts & Taxation (A&T), Computer Science (CS), Electrical Technician (ET) మరియు Computer Graphic & Animation 2 సంll కోర్సులకు 10వ తరగతి పాస్ అయిన వారు అర్హులు. అడ్మిషన్లు జరుగుచున్నవి. స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు. పై కోర్సులకు లెక్చరర్లు కావలెను. ✆ 82970 06500, 94402 92987, 94415 87394.

REAL ESTATE

కర్నూలుకి సమీపంలో 30X40 వాయిదాల పద్ధతిలో ఓపన్ ప్లాట్స్ కలవు. గుత్తి పెట్రోల్ బంకు నుండి 3KM లో 33X40 2BHK ఇల్లు కలవు. క్రిష్ణమూర్తి: 95330 49765.

HOUSE FOR SALE

రోహిణి ఇన్‌ఫ్రావారి శ్రీ విష్ణునివాస్‌లో 2 BHK ఇండిపెండెంట్ హౌసెస్ 30x45 సైజ్, బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. పుల్లయ్య ఇంజినీరింగ్ కాలేజి ప్రక్కన, నందికొట్కూరు రోడ్డు, కర్నూలు. 91600 38988.

రోహిణి ఇన్‌ఫ్రావారి "కల్పవృక్షం" లక్ష్మీపురం బస్టాపు దగ్గర N.H-44 ఆనుకొని ఇండిపెండెంట్ హౌసెస్, 23.99 లక్షలు మాత్రమే. కేవలం 1.99 లక్షలు చెల్లించి ఇల్లు సొంతం చేసుకొండి బ్యాంక్‌లోన్. అనూష: 91600 38988.

ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. నంద్యాల చెక్‌పోస్ట్, జొహరాపురం రోడ్‌కు కలవు. పుల్లయ్య కాలేజి దగ్గర, కైలసగిరిలో ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. ✆ 97045 00203.

కర్నూలు కొత్తబస్టాండ్‌కు కేవలం 2 కి.మీ. కోడుమూర్ రోడ్డు St.Claret స్కూల్ దగ్గర, 3 సెంట్ల ఇల్లు కట్టించబడును. గెటెడ్ కమ్యూనిటి, బ్యాంకు లోన్, మంచినీటి సౌకర్యం. ✆ 94937 32215.

PLOT FOR SALE

రాజధాని అమరావతికి అతిచేరువలో నిడుముక్కలలోని VL హౌసింగ్ వారి CRDA LP No. 24/2017/Gntలో 177 చౖగll ప్లాట్లు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. లోన్ సౌకర్యం కలదు. ✆ 83329 22223.

ఒంగోలు దక్షిణ జాతీయ రహదారి ప్రక్కన సంఘమిత్ర హాస్పిటల్ సమీపంలో పోస్టల్ కాలనీలో 36 గదులు లేక 6 సెంట్ల ప్లాట్ అమ్మబడును. సంప్ర: ✆ 9491701607, 8500617180.

JOBS

రాజధాని అమరావతికి అతి సమీపంలో నిడుముక్కల గ్రామంలో CRDA అప్రూవల్‌తో ప్లాట్లు మీ జిల్లాలోనే ఉండి మార్కెటింగ్ చేయుటకు అనుభవజ్ఞులైన లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 83318 22223.

Hyd 5 Star Hotels లో క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్, సెllగార్డ్స్, సూllవైll కావలెను. జీll 9000- 14000/- రూం+భోజనం ఫ్రీ. చదువులేకున్నా ✆ 8187842675/ 9010995511

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, కర్నూలు, నంద్యాల, తిరుపతి, రేణిగుంటలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కంllలో హెల్పర్స్, ప్యాకర్స్, సెllగార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీll 12,600/- to 18,000/- ✆ 7661801600.

ఎక్సెలెంట్ స్కూల్, నంద్యాల నందు పనిచేయుటకు ఆయాలు, అటెండర్స్ కావలెను. Ph: 08514-245515, 243571.

హోటల్ నందు **టిఫిన్‌మాస్టర్,** సౌత్‌ఇండియన్ దోసామాస్టర్ మరియు అసిస్టెంట్స్ అనుభవం కల్గినవారు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 9177822472, 8886688442, 45.

S.K.V.R. కంపెనీలో పనిచేయుటకు B.Sc (కెమిస్ట్రీ), ITI ఆల్ ట్రేడ్స్, హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూపర్‌వైజర్, లేడి టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/- - 17,000/- PM డైరెక్ట్ సంప్రll ✆ 9705549598/ 9553632447.

విశాఖపట్నంలో స్వీట్‌షాపులో పనిచేయుటకు (Male) హోమ్‌ఫుడ్ మూస్టర్, హెల్పర్స్ సేల్స్‌మెన్స్ కావలెను. Contact: 9491862379.

గ్రామీణ నిరుద్యోగ యువతీ/యువకులకు శుభవార్త 10th పాస్ ఆపైన విద్యార్థులకు ఉచిత శిక్షణతో కూడిన ఉపాధి కోర్సులు: 1.ఇన్వెంటరీ క్లర్క్, 2.హోటల్ మేనేజ్‌మెంట్, 3. రిటైల్, 4. ఆన్ ఆర్మడ్ సెక్యూరిటి గార్డ్స్ సంప్ర: శ్రీ టెక్నాలజీస్, హోసన్నామందిర్ ఎదురు, తపస్య బిల్డింగ్స్, గోరంట్ల, గుంటూరు. 77290 19019, 73373 63540.

కర్నూలు పట్టణంలో ప్రముఖ కాలేజీలో పనిచేయుటకు B.Sc. నర్సింగ్ చేసిన స్త్రీ అభ్యర్థి కావలెను. 96186 31419, 99593 62229.

నెల్లూరు జిల్లాలో పవర్ ప్లాంట్స్‌లో సెక్యూరిటి ఉద్యోగాలు 8 గంll డ్యూటికి 10 వేలు + OTలు, రూమ్, క్యాంటీన్ PF, ESI కలవు. ఆసక్తి గలవారు సంప్ర: 81792 34923 (వెంకట్)

Urgently need laundry press man, delivery boy and manager. salary 7000-10,000. Ph: 9985559666

FACULTY / TEACHERS

Wanted Teachers. EURO Kids Pre- School. # A.Camp, Opp: A.P.Rice Godown, Kurnool. Office: +9191001 71784.

Wanted Exp (5y) E.M. Teachers to Teach VI to X Tel, Eng, Biology & Social. KVR High School, Vaddegeri, KNL. ✆ 91333 45191, 91337 37711.

III to X Maths, Computer, NS & PS Teachers. Cont: Tagore Vidyanikethan, Shareen Nagar, K.N.L. Ph: 94416 57732, 95730 75461.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



భక్తులతో సందడిగా ఆలయ ప్రాంగణం



స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

శ్రీశైలంలో పోటెత్తిన భక్తులు

■ వసతి గదులన్నీ భక్తాదులతో కిటకిట ■ ఆర్జితసేవలకు బారులు తీరిన భక్తజనం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రం ఆదివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. వరుస సెలవుదినాలు రావడంతో రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు విశేషంగా తరలివచ్చారు. వేకువజాము నుంచి ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. భక్తులు ఉచిత, రూ.150 శీఘ్రదర్శనం క్యూలైన్ల గుండా స్వామిఅమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. మరోవైపు పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించుకొన్నారు. పోటెత్తిన భక్తజనంతో శ్రీగిరి క్షేత్రం కిటకిటలాడింది. ఎటు చూసినా భక్తజన సందడితో క్షేత్రం కళకళలాడింది. కార్లు, జీపుల్లో భక్తులు అత్యధికంగా తరలివచ్చారు. పార్కింగ్ ప్రదేశాలన్నీ వాహనాల్లో నిండిపోయాయి. చివరకు కార్లు, జీపులను ప్రధాన రహదారులకు ఇరువైపులా నిలుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. హోటళ్లు, సత్రాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. మరోవైపు సోమవారం భక్తులు స్వామివారికి అభిషేకాలు జరుకునేందుకు పోటెత్తారు. గంగాసదన్, మల్లికార్జునసదన్, ఆలయ క్యూకాంప్లెక్స్ వద్ద ఆర్జిత సేవల టిక్కెట్ల కోసం బారులు తీరారు. భక్తులకు ఆర్జిత సేవల్లో కొరత ఏర్పడకుండా ఈవో భరత్‌గుప్తా ఆన్‌లైన్ సేవలను విస్తృతంగా అందుబాటులోకి తెచ్చారు. అన్ని విభాగాల అధికారులకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక విధులు అప్పగించి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏఈవోలు, పర్యవేక్షకులను అప్రమత్తం చేశారు. ఆదివారం సుమారు 60 వేల మంది దర్శించుకొని ఉంటారని అంచనా.

అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఆదివారం గుంటూరుకు చెందిన కె.కనకదుర్గ రూ.1,01,116 విరాళం అందజేశారు. దాతలకు పర్యవేక్షకులు మధుసూదన్‌రెడ్డి స్వామి అమ్మవార్ల శేషవస్త్రం, ప్రసాదాలను అందజేసి సత్కరించారు.

ద్వారబంధన బంగారు కవచాలకు సంప్రోక్షణ పూజలు: శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల గర్భాలయం, అంతరాలయాలకు రూ.కోటితో తయారు చేయించిన నూతన బంగారు ద్వారబంధన కవచాలకు ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఈవో భరత్ గుప్తా, వేదపండితులు, అర్చకులు సంప్రోక్షణ పూజలు నిర్వహించారు. సంప్రోక్షణ పూజలు నిర్విఘ్నంగా జరగాలని ప్రధానార్చకులు ఎం.మల్లికార్జునస్వామి, మార్కండేయస్వామి, వేదపండితులు మహాగణపతిపూజ, బంగారు రేకుల శుద్ధి కోసం సంప్రోక్షణాది క్రతువులు నిర్వహించారు. ఈ బంగారు ద్వారబంధనాలను పూర్తిగా ఒక దాత సహకారంతో తయారు చేయించినట్లు ఈవో తెలిపారు. ఇందుకోసం 1.5 కేజీల బంగారం, 220 కేజీల రాగిని వినియోగించినట్లు చెప్పారు. బంగారు తాపడానికి మొత్తం 79 రేకులను రూపొందించినట్లు చెప్పారు. గతంలో ఉన్నట్లుగానే స్వామివారి బంగారు రేకులపై లింగోద్భవమూర్తి, దక్షిణామూర్తి, అర్ధనారీశ్వరమూర్తి, సోమస్కందమూర్తి, పరమేశ్వరుని రూపాలు, పద్మాలంకరణలు రూపొందించిట్లు తెలిపారు. 18వ తేదీ నాటికి స్వామి అమ్మవార్ల గర్భాలయ, అంతరాలయాలకు ఈ బంగారు రేకులు అమరిక పూర్తవుతుందని చెప్పారు. సంప్రోక్షణ పూజల అనంతరం బంగారు కవచాలను మంగళవాయిద్యాల నడుమ స్వామిఅమ్మవార్ల చెంత ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఏఈవో కృష్ణారెడ్డి, శ్రీశైలప్రభ సంపాదకులు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

మల్లన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్లను ఆదివారం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ నాగప్పన్, ఏపీ, తెలంగాణ ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామసుబ్రమణ్యం దర్శించుకొన్నారు. దర్శనార్థం వచ్చిన వారికి అధికారులు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తులు స్వామి వారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించుకొన్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేదపండితులు న్యాయమూర్తులకు వేదాశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. న్యాయమూర్తుల వెంట ఆలయ ఏఈవో కృష్ణారెడ్డి, తహసిల్దారు కె.వి.శ్రీనివాసులు, వీఆర్వో రవినాయక్ తదితరులున్నారు.



స్వామివార్ల తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్న న్యాయమూర్తులు

గోపాలుని లీలామృతం.. జగతికి మార్గదర్శనం



చిన్ని కృష్ణుని లీలామృతాన్ని తెలుపుతూ ప్రదర్శిస్తున్న నృత్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి

కర్నూలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఎస్వీ సుబ్బారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 17వ సాంస్కృతిక మేళాలో భాగంగా ఆదివారం స్థానిక శ్రీలక్ష్మి వేడుకల మందిరంలో కృష్ణాష్టమి, స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకొని నృత్య పోటీలను నిర్వహించారు. దివ్యాంగులకు నృత్య పోటీలు, ఆధునిక పాటల పోటీలు జరిగాయి. పోటీలను ప్రారంభించిన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ భగవద్గీత ప్రతి ఒక్కరికి మార్గదర్శనం అన్నారు. చిన్నికృష్ణుని చిలిపిచేష్టల లీలామృతంలో జీవనానికి అవసరమైన సందేశం ఉంటుందన్నారు. కృష్ణాష్టమి సంబరాలు సనాతన సంప్రదాయానికి ప్రతీకలన్నారు. అనంతరం నిర్వహించిన నృత్య పోటీలు, నృత్య రూపకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. దివ్యాంగుల ప్రదర్శనలు అదరహో అనిపించాయి. ఫౌండేషన్ కార్యాధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్, తెదేపా సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు హనుమంతరాయ చౌదరి, న్యాయ నిర్ణేతలు ఎలమర్తి రమణయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





వివిధ వేషధారణల్లో చిన్నారులు

రేషన్ పోర్టబులిటీ.. అమలు బొటాబొటీ


రేషన్ దుకాణం వద్ద కార్డుదారుడు

ఎవరు మంచి సేవలందిస్తారో వారి పట్లనే వినియోగదారుడు ఆకర్షితుడవుతాడు. ఉత్తమ సేవలు అటు వినియోగదారుడికి, ఇటు వ్యాపారికి పరస్పరం ప్రయోజనం కల్గిస్తాయి. ఫలితంగా వినియోగదారుడికి ఇబ్బందులు, అసౌకర్యాలు, నష్టాలు తగ్గుతాయి. వ్యాపారికి గిరాకీ, లాభాలు పెరుగుతాయి. వృత్తి వ్యాపారం ఏదైనా విజయానికి ప్రథమ సూత్రం వినియోగదారుల విశ్వాసం పొందడమే. ఈ సూత్రం ఆధారంగానే భారత్ టెలికాం శాఖ నెట్‌వర్క్ పోర్టబులిటీ విధానానికి శ్రీకారం చుట్టింది. ఈ విధానంతో నెట్‌వర్క్ కంపెనీల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఏర్పడింది. సిగ్నల్సు, టారిఫ్, టాక్‌టైం, మొబైల్ డాటా వంటి విషయాల్లో వినియోగదారుడికి మేలు జరిగేలా నిర్ణయం తీసుకున్నారు. ఒక నెట్‌వర్క్ నుంచి మరో నెట్‌వర్క్‌కు సులువుగా మారే పరిస్థితి ఏర్పడింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న కోట్లాది వినియోగదారులు దేశవ్యాప్తంగా తమకు ఎవరి సేవలు నచ్చుతాయో ఆ కంపెనీ నెట్‌వర్క్‌కు మారుతున్నారు. ఈ విధానం విజయవంతం కావడంతో ఇదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డుదారులకు పోర్టబులిటీ సదుపాయం కల్పించారు. చరవాణి సేవల విషయంలో విజయవంతమైన ఈ విధానం ఇక్కడ విఫలమయ్యింది.

- న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, డోన్ పట్టణం

★ డీలర్లందరిదీ ఒకేమాట, ఒకేబాట

★ చంద్రన్న కానుకలతో లంకె

★ వినియోగించుకుంటున్నది 10 శాతంలోపే

అవినీతి విచ్చలవిడిగా పేరుకుపోయిన శాఖల్లో రెవెన్యూ ఒకటి. ఈ శాఖ పరిధిలోనే పౌరసరఫరాల విభాగం పనిచేస్తుంది. ప్రజలకు నిత్యావసర వస్తువులు చౌక ధరలకే పంపిణీ చేసే ఈ శాఖ ఖరీదైన అవినీతికి నిలయం. తమకు అందాల్సిన సరకులు ఇవ్వకుండా దుకాణాలే తెరవకుండా వచ్చింది వచ్చినట్లు బ్లాక్‌మార్కెట్‌కు తరలిస్తూ చాలామంది డీలర్లు అవినీతికి అలవాటు పడిపోయారు. దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వం ఈ-పాస్‌ను ప్రవేశపెట్టింది. దీంతోపాటు కార్డుదారులకు పోర్టబులిటీని అమలు చేసింది. కార్డుదారుడు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా తనకు నచ్చిన అందుబాటులో ఉన్న చౌక దుకాణంలో సరకులు తీసుకునే వెసులుబాటు కల్పించింది. డీలర్లు సక్రమంగా సరకులు పంపిణీ చేయకపోయినా, తూకాల్లో మోసాలకు పాల్పడినా అలాంటి వారిని మార్చుకొని తనకు ఇష్టమైన, అనుకూలమైన దుకాణం ఎంచుకునే సౌకర్యం కల్పించడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశం. కార్డుదారులను ఇబ్బంది పెడితే వేరే దుకాణానికి వెళతారని దీనివల్ల ఆదాయానికి గండి పడే ప్రమాదం ఉండడంతో డీలర్లు సక్రమంగా సేవలు అందిస్తారని ప్రభుత్వం భావించింది. డీలర్లలో ఉన్న ఐక్యత కార్డుదారుల పాలిట శాపంగా మారింది. ఒక కార్డుదారుడు తనకు కేటాయించిన దుకాణంలో కాకుండా వేరే చోట సరకులకు వెళ్తే ఇవ్వకూడదని చాలా చోట్ల డీలర్లు నిర్ణయానికి వచ్చారు. అందరూ కలిసి ఒకే మాట మీద ఉండడంతో కార్డుదారుడు వేరే డీలరు వద్దకు సరకులకు వెళితే ఇవ్వమని చెబుతున్నారు. మీ సొంత డీలరు వద్దకే వెళ్లాలని వెనక్కి పంపిస్తున్నారు. సేవలు సక్రమంగా లేకున్నా తప్పనిసరి పరిస్థితుల్లో డీలర్ల సేవలు దారుణంగా ఉన్నా గత్యంతరంలేని స్థితిలో సొంత డీలరు వద్దనే సరకులు తీసుకుంటున్నారు

పోర్టబులిటీ 10% దాటలేదంతే

12 నెలల కాలంలో పోర్టబులిటీ వినియోగించుకున్న వారి గణాంకాలు

నెల	జిల్లా బయట వినియోగించుకున్న కార్డుదారులు	జిల్లాలో వినియోగించుకున్న కార్డుదారులు
జులై (2016)	637	73,842
సెప్టెంబరు (2016)	912	77,180
డిసెంబరు (2016)	1100	83,099
ఫిబ్రవరి	102	97,466
మే	430	1,07,189
జులై	472	1,09,791

జిల్లాలో మొత్తం రేషన్ దుకాణాలు 2423 ఉండగా 11,50,433 కార్డులు ఉన్నాయి.

గ్రామాల్లో దారుణం

గ్రామాల్లోనైతే పోర్టబులిటీ అంటేనే తెలియనివారు నూటికి 90% కిపైగా ఉన్నారంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఇదే అదనుగా తీసుకుని డీలర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతోంది. ఈ విషయంలో చైతన్యం తేవాల్సిన పౌరసరఫరాల శాఖ కూడా మౌనం వహిస్తోంది. అక్రమాలు ఉంటేనే తమకు ఆదాయం ఉంటుందని ఆ శాఖ భావించడంతోనే ఈ స్థితి నెలకొందని నిపుణులు భావిస్తున్నారు.

పోర్టబులిటీతో లాభాలెన్నో

★ పోర్టబులిటీతో కార్డుదారులకు అనేక లాభాలు ఉన్నాయి

★ తమకు నచ్చిన డీలరు వద్ద సరకులు తీసుకోవచ్చు

★ తమ ఇంటికి సమీపంలో ఉన్న దుకాణం వద్దనే తీసుకోవచ్చు

★ కూలీ, ఇతర పనుల మీద వేరే ఊర్లకు కుటుంబాలతో తరలి వెళ్లిన వారు సైతం తామెక్కడుంటే అక్కడే రేషన్ తీసుకోవచ్చు

★ డీలరు సేవలు నచ్చక పోతే వెంటనే వేరే దుకాణానికి వెళ్లి సరకులు తీసుకోగలమనే ధీమా కార్డుదారులకు ఉంటుంది.

ఇదీ పరిస్థితి

★ ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన అమీనా అనే మహిళకు స్థానికంగానే దుకాణం కేటాయించారు. అది ఆమె ఇంటికి దూరంగా ఉంది. డీలరు సరకుల పంపిణీలో వేళలు పాటించకపోవడం వల్ల ఆమె పోర్టబిలిటీ ద్వారా తనకు అనుకూలంగా ఉన్న చౌక దుకాణాన్ని ఎంచుకున్నారు. ఇటీవల రంజాన్ తోఫా కోసం పాత డీలరు వద్దకు వెళ్లగా ఇచ్చేందుకు అతను నిరాకరించారు. నెలనెలా తన వద్ద తీసుకోకుండా రంజాన్‌తోఫా కోసమే వస్తే నేనెందుకు ఇవ్వాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె బతిమాలి, మరోసారి ఇలా చేయనంటూ ప్రాధేయపడడంతో సరకులు ఇచ్చారు. అప్పటి నుంచి ఈమె నెలనెలా కష్టమైనా దూరంగా ఉన్న పాత డీలరు వద్దనే సరకులు తీసుకుంటున్నారు.

★ ఆళ్లగడ్డ పట్టణంలో ఓ డీలరు పోర్టబులిటీ అంటేనే మండిపడతాడు. కార్డుదారుడు పొరపాటున వేరే చోట రేషన్ తీసుకుంటే తర్వాతి నెలలో సదరు డీలరు కార్డుదారుడికి చుక్కలు చూపిస్తారు. పండగ సరకులు ఇచ్చేందుకు ఎన్ని విధాలుగా వేధించాలో అన్ని విధాలుగా వేధిస్తుంటారు.

★ డోన్ పట్టణంలోనూ ఇదే స్థితి నెలకొంది

★ ఆత్మకూరులో డీలర్లు పలు కారణాలు చెబుతూ పోర్టబులిటీ అమలు చేయడం లేదు. డీలరు ఎలా వ్యవహరిస్తున్నా కార్డుదారులు నిస్సహాయ పరిస్థితుల్లో అక్కడే కొనసాగుతున్నారు.

★ జిల్లాలో పోర్టబులిటీని వినియోగించుకుంటున్న కార్డుదారులందరూ పండగ సరకులు (ఉచిత సరుకుల) అందుకునే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి



-లక్ష్మీనారాయణ, సీపీఎం డివిజన్ నాయకుడు

పోర్టబులిటీ అమలైతే డీలర్ల పనితీరు తప్పక మెరుగు పడుతుంది. కార్డుదారుడితో అతడి వ్యవహారం చక్కగా ఉంటుంది. పోర్టబులిటీ అమలు చేయని డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజల్లో అవగాహన తేవాలి



-దస్తగిరి, ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్టణంలో ఉన్న నాకే కార్డు పోర్టబులిటీపై అవగాహనలేదు. దీనిపై ప్రజలకు అర్థమయ్యేలా చేస్తే అందరూ ఎక్కడ మంచి సేవలు అందుతాయో అక్కడికే వెళతారు.

సరకులు ఇవ్వలేదు



-ధనుంజయ,శ్రీరామ్ నగర్, డోన్

మా బంధువులు సరకుల కోసం వేరే డీలరు వద్దకు వెళితే ఇవ్వడం లేదు. ఇక్కడ డీలర్లు ఒక్కమాటపైనే ఉన్నట్లుగా అర్థమైంది. ప్రభుత్వ ఆదేశాలను వీళ్లు తుంగలో తొక్కుతున్నారు తప్పక అమలు చేయాల్సిందే

పండగ సరకులకూ పోర్టబులిటీ అమలు చేయాలి

-బత్తుల కృష్ణయ్యయాదవ్, బీసీ సంఘం నాయకుడు,దొర్నిపాడు



పండగ సరకులు ఇచ్చే సమయంలో డీలరు వేధిస్తారనే ముఖ్యకారణంతో ప్రజలు పోర్టబులిటీని ఉపయోగించుకోవడంలేదని నా ఉద్దేశం. అందుకే పండగ సరకులు ఏ డీలరు వద్ద తీసుకుంటారో కార్డుదారుడి నుంచి సమాచారం తీసుకుని ఆమేరకు డీలరు ఏర్పాట్లు చేయాలి. ఈ ఒక్క నిర్ణయం తీసుకుంటే పోర్టబులిటీ విజయవంతమవుతుంది

తప్పనిసరిగా అమలు చేయాలి



-సత్యశ్రీనివాసులు, తహసీల్దారు,ఆళ్లగడ్డ


పోర్టబులిటీని తప్పక అమలు చేయాలని డీలర్లకు ఆదేశాలు ఇచ్చాం. ఎవ్వరైనా పోర్టబులిటీని నిరాకరించారో అలాంటి వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం. పోర్టబులిటీ వినియోగించుకుంటున్న కార్డుదారుడికి పండగ సరకులు ఇచ్చేందుకు డీలరు నిరాకరించినట్లు నా దృష్టికి వస్తే చర్యలు కఠినంగా ఉంటాయి.


సరకుల కోసం వేచి ఉన్న కార్డుదారులు

నకిలీ ధ్రువపత్రాల తయారీ సభ్యుల్లో మరొకరి అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ కొల్లి శ్రీనివాసరావు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : జిల్లాలో నకిలీ ధ్రువపత్రాలు తయారుచేస్తున్న ముఠా సభ్యులను ఆదోని పోలీసులు ఇటీవల పట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ ముఠా సభ్యుల్లో పరారీలో ఉన్న రెండో ప్రధాన నిందితుడు ఆంజనేయులును ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ కొల్లి శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. నకిలీ సర్టిఫికెట్ల తయారీపై కౌతాళం పోలీసుస్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్పీ గోపీనాథ్‌జెట్టి ఆదేశాలమేరకు డీఎస్పీ కొల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాలుకా సీఐ దైవప్రసాద్, కౌతాళం ఎస్సై సుబ్రహ్మణ్యం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నకిలీ ధ్రువపత్రాలు తయారుచేస్తున్న ముఠా నాయకుడిపై దృష్టి పెట్టామన్నారు. ఆదోని మున్సిపల్ పరిధిలోని పర్వతాపురం పురపాలక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులును అరెస్టు చేయడంతోపాటు ఆయనకు సహకరిస్తున్న 22 మంది ఏజెంట్లను ఈనెల 6న అరెస్టు చేశామన్నారు. ఈ సర్టిఫికెట్ల తయారీలో కీలకపాత్ర వహిస్తున్న కల్లూరుకు చెందిన ఆంజనేయులును స్థానిక బస్టాండు వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుంచి కంప్యూటరు, నకిలీ పత్రాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ముఠా నాయకుడు శ్రీనివాసులు, ఆంజనేయులు కర్నూలు బస్టాండు వద్దనున్న తేజా డీలక్స్ లాడ్జి కేంద్రంగా చేసుకొని అక్కడే ఒక లాకర్‌ను అద్దెకు తీసుకొని నివాసం ఉండేవారన్నారు. కర్నూలు, ఆదోని, ఆత్మకూరు తదితర ప్రాంతాల్లో ఏజెంట్లను నియమించుకొని రూ.1000 నుంచి రూ.20 వేల వరకు అభ్యర్థుల అవసరాన్ని బట్టి కేజీ నుంచి పీజీ వరకు నకిలీ పత్రాలు తయారు చేసి విక్రయిస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఆంజనేయులు ఒరిజినల్ సర్టిఫికెట్లు సేకరించి అందులోని ఫొటోలు, పేర్లను కంప్యూటరులో ఫొటోషాప్ ద్వారా మార్చి అవసరమైన వారి పేర్లు, ఫొటోలు పెట్టేవారన్నారు. ఆ తర్వాత ఓ పెన్‌డ్రైవ్‌లో వేసుకొని జిరాక్స్ కేంద్రాలకు వెళ్లి కలర్ ప్రింటింగ్ వేసుకుని అభ్యర్థులకు విక్రయించినట్లు తమ విచారణలో తెలిసిందని పేర్కొన్నారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీ ధ్రువపత్రాలు, కంప్యూటరు

ఇంటి పట్టాలు సైతం అదేతీరున...

తమ బంధువులు, కుటుంబసభ్యుల పేరిట నకిలీ ఇంటి పట్టాలు సైతం సృష్టించినట్లు తమ విచారణలో తేలిందని డీఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. దీంతోపాటు నకిలీ ఇంటి పట్టాలు సృష్టించి పలు బ్యాంకుల్లో రుణాలు పొందినట్లు తెలిసిందన్నారు. వీటన్నింటిపై పూర్తిస్థాయిలో విచారణ ముమ్మరం చేస్తున్నామన్నారు. దీనికోసం మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. కర్నూలు, ఆదోని, ఆత్మకూరు ప్రాంతాలతోపాటు పలు ప్రాంతాల్లో సైతం విచారణ కొనసాగిస్తున్నామన్నారు. ఈ ముఠా సభ్యులతోపాటు వీరికి ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయి.. ఎవరెవరికి విక్రయించారు.. నకిలీ పత్రాలు పొంది ఉద్యోగాలు, పదోన్నతులు పొందిన వారిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ సమావేశంలో సీఐ దైవప్రసాద్, ఎస్సై సుబ్రహ్మణ్యంరెడ్డి, సిబ్బంది నాగరాజు, రామాంజనేయులు, షఫి పాల్గొన్నారు.



లాక్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్ గురించి వివరిస్తున్న ఎస్పీ గోపీనాథ్‌జెట్టి, నగరపాలక సంస్థ కమిషనర్

దొంగతనాల నియంత్రణకే ఎల్‌హెచ్‌ఎంఎస్ అమలు

☛ సద్వినియోగం చేసుకోవాలన్న ఎస్పీ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: దొంగతనాలను నియంత్రించి దొంగల ఆటకట్టించేందుకు ఆధునిక సాంకేతికతతో కూడిన లాక్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ గోపీనాథ్ జెట్టి సూచించారు. ఆదివారం కర్నూలు రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో నూతన విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు చరవాణి నుంచి ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపీ పోలీసు యాప్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకొని, వారి పేరు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నట్లు తమకు సమాచారం ఇస్తే ఇంట్లో కెమెరా, యూపీఎస్, రూటర్‌ను ఏర్పాటు చేసి కంట్రోల్ రూం నుంచి వీక్షిస్తూ ఉంటామన్నారు. ఇంట్లో దొంగలు చొరబడితే కంట్రోల్ రూంలోని అలారం మోగుతుందని, అక్కడి పోలీసులు వెంటనే స్థానికంగా ఉండే గస్తీ పోలీసులకు సమాచారం ఇచ్చి అప్రమత్తం చేస్తారన్నారు. సీసీ కెమెరాల ఫుటేజీ కోర్టులో నేరనిరూపణకు దోహదపడుతుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకొని నేరాల నియంత్రణకు సహకరించాలని, కర్నూలు, నంద్యాల, ఆదోనిలో ఈ విధానం అందుబాటులో తీసుకువచ్చామన్నారు. ప్రజలు అవగాహన కోసం కరపత్రాలు తయారు చేయించినట్లు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ విధానంపై ఉద్యోగులకు, పింఛనర్లకు అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు రమణమూర్తి, సీఐలు మహేశ్వరరెడ్డి, డేగల ప్రభాకర్, నాగరాజారావు, కృష్ణయ్య, దివాకర్‌రెడ్డి, శ్రీనివాసరావు, ఈకాప్స్ ఇంఛార్జి రాఘవరెడ్డి, యాప్ డెవలపర్స్ నవీన్ కుమార్, మణికంఠ పాల్గొన్నారు.

మాజీ సైనికులకు పదిశాతం రిజర్వేషన్ కల్పించాలి

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: కర్ణాటక, తమిళనాడు తరహాలో మాజీ సైనికులకు ఉద్యోగనియామకాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని జైహింద్ యుద్ధవీర్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కేపీ అభిరాం కోరారు. ఆదివారం స్థానిక బీసీ భవన్‌లో కల్నల్ సయ్యద్ నేతృత్వంలో సమావేశం జరిగింది. హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మన రాష్ట్రంలో రెండు శాతం రిజర్వేషన్ ఉన్నా సరిగా అమలుకావటం లేదని ఆరోపించారు. మహారాష్ట్ర తరహాలో ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని, అమరవీరుల కుటుంబాలను ఆదుకోవటం లేదని వాపోయారు. 40 మంది మాజీ సైనికుల నుంచి డబ్బులు వసూలుచేసి హౌసింగ్‌బోర్డు అధికారులు మోసగించారని ఆరోపించారు. మాజీ సైనికులకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సైనిక సంఘాల నాయకులు డీసీబీ సాహెబ్, పి.శ్రీనివాసులు, బి.పురుషోత్తం, వీవీ రమణమూర్తి, వెంకటేశ్వర్లు, ఏవీ రమణ, శేషిరెడ్డి, మహ్మద్ రఫీ పాల్గొన్నారు.

నిధులు, వనరులు సమానంగా పంచాలి



సదస్సులో పాల్గొన్న ఐవైఆర్ కృష్ణారావు, మాజీ డీజీపీ ఆంజనేయరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: రాజధాని ప్రాంతం మాత్రమే అభివృద్ధి చెందితే ప్రాంతీయ అసమానతలు పెరిగిపోతాయని.. అధికార వికేంద్రీకరణ జరిగి నిధులు, వనరులు అన్ని జిల్లాలకు సమానంగా పంచినప్పుడే అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు అన్నారు. ఆదివారం స్థానిక మెగాసిరి వేడుకల మందిరంలో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో 'రాయలసీమ అభివృద్ధి- సవాళ్లు' అనే అంశంపై వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐవైఆర్ మాట్లాడారు. మాజీ డీజీపీ ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రం వ్యవసాయం మీద ఆధారపడిందని, ముందుగా పాత వ్యవసాయ విధానాలకు స్వస్తిపలికి సాంకేతికతతో కూడిన ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేయాలన్నారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని పాలించిన అన్ని పార్టీలు సీమ అభివృద్ధి, ప్రాజెక్టుల గురించి పట్టించుకోకపోవడంతోనే నేడు సీమ కరవుకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీమ జిల్లాల్లోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రతిఎకరాకు సాగునీరు అందించినప్పుడే అభివృద్ధి జరుగుతుందని, పార్టీలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. చిత్తూరుకు చెందిన పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజధానితోపాటు పోలవరం నిర్మాణానికి నిధులు మళ్లించకుండా అన్ని జిల్లాలకు సమానంగా నిధులు, నీరు పంచాలని డిమాండు చేశారు. రాచమల్లు ఇస్మాయిల్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, శ్రీనివాసులు మాట్లాడుతూ కృష్ణా నదిపై సీమ జిల్లాల్లో ఉన్న జలాశయాలకు నికర జలాలు కేటాయించకపోతే భవిష్యత్తులో ఈ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఉందని, నికర జలాల కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సదస్సులో మైనార్టీ నాయకులు రోషన్‌అలీ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నక్కలమిట్ట శ్రీనివాసులు, చంద్రశేఖర్ కల్కూర, అధ్యాపకులు బాలసుందరం, సోమసుందరశర్మ, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పాతపడిన దేవాలయాలను ఆధునికీకరించాలి

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పాతపడిన దేవాలయాలను ఆధునికీకరించి భక్తులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు అభిప్రాయపడ్డారు. నగరంలోని అర్చకులు కృష్ణకాంత్ శ్యాజాలో ఏర్పాటు చేసుకున్న జిల్లా అర్చక ఐకాస కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదివారం ఆయన హాజరయ్యారు. చాలా దేవాలయాలు ధూపదీప నైవేద్యం పెట్టేవారు లేక కళావిహీన స్థితికి చేరుకున్నాయన్నారు. ప్రతి దేవాలయంలో అర్చకులను ఏర్పాటు చేసి ధార్మిక పరిషత్ ఉద్యోగులకు నెలనెలా జీతాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అర్చక ఐకాస ఛైర్మన్ ఎన్.శ్రీనివాసులు, అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షులు పూజారి సాయినాథ్, ఇంజినీరింగ్ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి, మైనార్టీ నాయకులు సయ్యద్ రోషన్ అలీ, ఎన్నికల సంఘం నిఘావేదిక కన్వీనర్ లక్ష్మణ్‌రెడ్డి, తేజ, చెరకుచెర్ల సురేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

ఏటీఎం కార్డులు మార్చి చోరీలు.. నిందితుడి అరెస్టు

గద్వాల, న్యూస్‌టుడే: గద్వాల పట్టణంతోపాటు పలు ప్రాంతాల్లో నిరక్షరాస్యులు, అమాయకులను లక్ష్యంగా చేసుకొని ఏటీఎం కార్డులు మార్చి డబ్బులు డ్రా చేసిన కేసుల్లో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. గద్వాల ఇన్‌ఛార్జి సీఐ సురేశ్ కథనం ప్రకారం.. కర్నూలుకు చెందిన సిద్దేశ్‌రెడ్డి గద్వాల పట్టణంలోని ఎస్‌బీహెచ్ ప్రాంతంలో అనుమానాస్పద రీతిలో తచ్చాడుతుండగా ఎస్సై శ్రీనివాసులు అదుపులోకి తీసుకొని విచారించారు. దీంతో ఏటీఎం కార్డులు మార్చి చోరీలు చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. కొంతకాలంగా నిరక్షరాస్యులు, అమాయకులను లక్ష్యంగా చేసుకొని ఏటీఎంలో వారికి సాయపడేవాడు. ఈ సమయంలోనే వారిని మోసగించేవాడు. విచారణ అనంతరం కేసు నమోదు చేసినట్లు సీఐ సురేశ్ తెలిపారు. నిందితుడిని విచారిస్తున్నట్లు చెప్పారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

తుగ్గలి, న్యూస్‌టుడే: తుగ్గలి సమీపంలో పెరవలి రహదారి పక్కన ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో ఆదివారం మృతి చెందారు. మృతుడిని పత్తికొండకు చెందిన కుమ్మరి ఓబయ్య (45)గా గుర్తించారు. తుగ్గలి ఎస్సై కేశవ తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఓబయ్య హైదరాబాదులో సెంట్రింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల అతని మామ పెద్దకర్మ కోసం పత్తికొండకు వచ్చారు. హైదరాబాదుకు వెళుతున్నానని భార్య లక్ష్మీదేవికి చెప్పి శనివారం ఇంటి నుంచి వచ్చారు. అదే రోజు తుగ్గలి మద్యం దుకాణంలో మద్యం తాగుతుండగా చూసినట్లు కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పెరవలి రహదారి పక్కన తప్పతాగి పడి ఉండగా గుర్తుతెలియని వాహనం అతని కాళ్లపై వెళ్లి ఉండవచ్చునని పోలీసులు తెలిపారు. రోడ్డుపై రక్తపు మరకలు పట్టి రోడ్డు ప్రమాదమై ఉంటాచ్చని అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఓబయ్యకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న తుగ్గలి ఎస్సై కేశవ

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువర్గాల ఘర్షణ

☛ స్నేహితుడి కోసం వెళ్లి గాయపడిన యువకుడి మృతి
☛ వైద్యుడి కుటుంబ సభ్యులపై హత్య కేసు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలు నగరంలో బి.క్యాంపు పరిధిలోని అరోరానగర్‌కు చెందిన బోయ రామదివాకర్(27) మృతి వివాదాస్పదంగా మారింది. మాజీ కార్పొరేటరైన ఇతని తండ్రి లక్ష్మీపతి గతంలో చనిపోగా, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తల్లి నాగేంద్రమ్మ మాత్రమే ఉన్నారు. గాంధీ నగర్‌లోని ఓ మెడికల్ ఏజెన్సీలో రామదివాకర్ పనిచేస్తుండేవారు. 2011లో అదే కాలనీకి చెందిన జ్యోతి అనే యువతిని ప్రేమించి పెళ్లి చేసుకొన్నారు. కుమార్తె పుట్టిన తర్వాత విడిపోయారు. స్థానిక కొట్టకూడలి వద్ద సాయి డ్రెస్సెస్ దుకాణం నిర్వహిస్తున్న వెంకటేష్ శనివారం ద్విచక్ర వాహనంపై ఆర్ఎస్ రోడ్డు నుంచి మౌర్యాఇన్‌వైపు వెళుతూ ఎదురుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న కృష్ణానగర్‌కు చెందిన తండ్రీ కుమారులు సత్యనారాయణ రాజు, అఖిల్‌ను ఢీకొట్టారు. మౌర్యాఇన్ వద్ద ఇరువురూ గొడవపడి పరస్పరం దూషించుకున్నారు. ఆ తర్వాత వీరి గొడవ ఐజీ బంగ్లా వద్దకు చేరింది. వెంకటేష్‌కు మద్దతుగా తన సోదరుడి స్నేహితుడు రామదివాకర్ రాగా, మద్దతుగా సత్యనారాయణరాజు అల్లుళ్లు సృజన్, సూరజ్ అక్కడికి చేరుకొన్నారు. ఘర్షణపడి పరస్పరం దాడులు చేసుకొన్నారు. వాహన తాళం చెవులతో కొట్టడంతో రామదివాకర్ కంటి కింద భాగాన, పలుచోట్ల గాయాలయ్యాయి. పరస్పరం కర్నూలు రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసుకోగా కేసులు నమోదయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందిన రామదివాకర్ ఇంటికి వెళితే తన తల్లి చూసి బాధపడుతుందని అక్కడికి వెళ్లకుండా గాయత్రీ ఎస్టేట్‌లోని ఓ హోటల్‌లో ఉన్నారు. రాత్రి 10-50 గంటల సమయంలో రామదివాకర్ ఛాతిలో నొప్పిగా ఉందని చెప్పటంతో స్నేహితులు సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారు. సమాచారం ఇవ్వటంతో అర్ధరాత్రి సీఐ డేగల ప్రభాకర్, ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు. సత్యనారాయణరాజు, ఇతని కుమారుడు అఖిల్, మేనల్లుళ్లు సృజన్, సూరజ్ బలంగా గుండెపై కొట్టడంతోనే మృతి చెందినట్లు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ నలుగురిపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు. రామదివాకర్ ఏవిధంగా మృతి చెందింది శవపరీక్షలో తేలాల్సి ఉంది. ఆధారంగా ఉన్న ఒక్కగానొక్క కుమారుడి మృతితో నాగేంద్రమ్మ పుత్రశోకంతో విలవిలలాడిపోయారు. సత్యనారాయణరాజు వైద్యశాఖకు సంబంధించి సి.బెళగల్‌లో పర్యవేక్షణాధికారిగా పనిచేస్తుండగా, ఎంబీబీఎస్ పూర్తి చేసిన అఖిల్ నెల్లూరులో సివిల్ సర్జన్ చదువుతున్నారు. పోలీసులు అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రోదిస్తున్న రామదివాకర్ తల్లి



రామదివాకర్ (పాత చిత్రం)

పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్ రచ్చ రచ్చ..

☛ సీఐతో వాగ్వాదం ☛ మద్యం నిర్ధారణ పరీక్షల భయంతో కాళ్లబేరం

పత్తికొండ గ్రామీణ, న్యూస్‌టుడే: పత్తికొండలోని సవారమ్మ కాలనీలో మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా అక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆస్పరి రాణా కానిస్టేబుల్ శ్రీనివాసరావు మరోసారి పత్తికొండ పోలీసురాణాలో ఆదివారం హంగామా సృష్టించాడు. తన భార్యతో కలిసి వచ్చిన అతను ఏకంగా సీఐ కార్యాలయంలో సీఐ విక్రమ సింహతో వాగ్వాదానికి దిగాడు. అతని ప్రవర్తనతో విసిగిపోయిన కాలనీ వాసులు శుక్రవారం సాయంత్రం ఆయనపై సీఐకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. మద్యం తాగాడన్న అనుమానంతో నిర్ధారణ పరీక్షలకు తరలిస్తుండగా సిబ్బంది నుంచి తప్పించుకొని పోయాడు. రెండు రోజుల తర్వాత భార్యతో కలిసి వచ్చిన సీఐతోనే గొడవకు దిగాడు. తమ వాదన పట్టించుకోకుండా కాలనీవాసుల వాదన మాత్రమే వినటం సబబు కాదని నిలదీశాడు. మీడియా ప్రతినిధులపైనా రుసరుసలాడాడు. సీఐ ఎంత సేపు నచ్చ చెప్పే యత్నం చేసినా వినిపించుకోలేదు. మరోసారి మద్యం నిర్ధారణ పరీక్షలు చేయించేందుకు పత్తికొండ ప్రభుత్వ వైద్యురాలు శ్రావణిని పోలీసులు రప్పించారు. అప్పటి వరకు రచ్చ చేసిన కానిస్టేబుల్ ఒక్కసారిగా కింద పడిపోయి అక్కడి నుంచి తప్పించుకొనే యత్నం చేశాడు. సిబ్బంది అడ్డుకొని పరీక్షలకు సహకరించాలని కోరారు. అతనిని పరీక్షించిన వైద్యురాలు పరీక్షల్లో మద్యం తాగినట్లు తెలిపారు. పరీక్షల్లో మద్యం తాగినట్టు నిర్ధారణ అయితే ఇబ్బంది ఉంటుందని భావించిన ఆయన చివరకు సీఐని ప్రాధేయ పడ్డాడు. రక్షక భటుడై ఉండి ఏకంగా పోలీసుస్టేషన్‌లో తన పై అధికారి వద్దే అతని ప్రవర్తన ఇలా ఉంటే సామాన్య ప్రజల విషయంలో ఎలా ఉంటాడోనని అక్కడి వారు విస్తుపోయారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



సీఐని ప్రాధేయపడుతున్న కానిస్టేబుల్ శ్రీనివాసరావు

నంద్యాలను పులివెందుల కానివ్వం



మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: నంద్యాలను పులివెందులలాగా మార్చుతానని వైఎస్ జగన్ అంటున్నారని, నియోజకవర్గ ప్రజలు శాంతియుతంగా జీవిస్తున్నారని అటువంటి దీనిని పులివెందుల కానివ్వమని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఫ్యాక్షన్‌కు మారుపేరైన పులివెందుల మాదిరిగా నంద్యాలను మారుస్తామంటే చూస్తూ ఊరుకోమని పేర్కొన్నారు. ఆదివారం స్థానిక విశ్వకర్మ కాలనీలోని విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి పూలకుంట అరుణాచారి అధ్యక్షతన విశ్వబ్రాహ్మణుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయనతోపాటు ఇన్‌ఛార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులు, మంత్రి అమరనాథరెడ్డిలతోపాటు విశ్వబ్రాహ్మణ, శాలివాహన సంఘం ఛైర్మన్లు సింహాద్రి కనకాచారి, తుగ్గలి నాగేంద్ర, చంద్రపల్లి వెంకటరమణాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ.. ప్రశాంతంగా ఉన్న నంద్యాలలో సంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చి పోటీ పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుంటే ఊరుకునేది లేదన్నారు. ప్రశాంతంగా ప్రచారం నిర్వహించుకొంటున్న తమ కార్యకర్తలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నంద్యాలలో ఎట్టి పరిస్థితుల్లో ఫ్యాక్షన్ రాజకీయాలను రానివ్వమన్నారు. అనంతరం మంత్రులు కాల్వ శ్రీనివాసులు, అమరనాథరెడ్డి మాట్లాడుతూ.. బీసీలను రాజకీయంగా పైకి తెచ్చింది.. తెదేపా ప్రభుత్వమని అన్నారు. 13 ఏళ్లుగా అధికారంలో ఉండి నంద్యాల అభివృద్ధి చేయని వ్యక్తి, ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ నుంచి పోటీ చేసి గెలిచి పట్టణానికి ఏం చేస్తారో ప్రజలు ఆలోచించాలన్నారు. తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు.

బోయల మద్దతు భూమాకే

బోయల మద్దతు భూమా బ్రహ్మానందరెడ్డికేనని మంత్రి కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో వాల్మీకి బోయల ప్రముఖుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. తెదేపా ఆవిర్భావం నుంచి వాల్మీకులు బోయలు తెదేపాకు గట్టి మద్దతు ఇస్తున్నారన్నారు. మెజార్టీ బోయలు పార్టీ వైపు ఉండటం వల్లనే ముఖ్యమంత్రి నాకు రెండుసార్లు ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇచ్చారన్నారు. ఈసారి మంత్రిగా నాకు అవకాశం ఇచ్చారన్నారు. కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ అధ్యక్షుడు బీటీ నాయుడు మాట్లాడారు.



కాంగ్రెస్ కరపత్రాలను విడుదల చేస్తున్న తులసిరెడ్డి, ఇతర నాయకులు



కాంగ్రెస్ కరపత్రాలను విడుదల చేస్తున్న తులసిరెడ్డి, ఇతర నాయకులు

సీమతో కాంగ్రెస్‌కు అవినాభావ సంబంధం

నంద్యాల, న్యూస్‌టుడే: రాయలసీమతో కాంగ్రెస్ పార్టీకి అవినాభావ సంబంధముందని పీసీసీ ఉపాధ్యక్షుడు డా.ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. జాతీయ ఉద్యమంలో నంద్యాల ఎంతో క్రియాశీలకంగా వెలుగొందిందన్నారు. నంద్యాల ప్రాంతం ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ విధానాలకు మద్దతుగా నిలిచిందన్నారు. 17 పర్యాయాలు ఎన్నికలు జరిగితే, ఎక్కువసారు కాంగ్రెస్‌నే విజయం వరించిందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజనలో అన్ని పార్టీల భాగస్వామ్యం ఉందని, విభజన తప్పయితే అందులో ఆఖరు పాత్ర మాత్రమే కాంగ్రెస్‌దని ఆయన తెలిపారు. జగన్, చంద్రబాబు తెలంగాణ ఏర్పాటుకు లేఖలు ఇచ్చిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉండటం వల్ల నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఒక్క సీపీఎం మినహా అన్ని పార్టీలు విభజనకు కారణమన్నారు. విభజన పూర్తయిన అధ్యయంగా పేర్కొన్న భాజపా మాత్రం విభజన చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. పీసీసీ కార్యదర్శి సూరిబాబు మాట్లాడుతూ... భాజపా, తెదేపాలది ఎలాంటి పొత్తో రెండు పార్టీలు తేల్చుకోవాలన్నారు. కాకినాడలో మాత్రం కలిసి పని చేయాలని చెబుతున్నారని నంద్యాలలో మాత్రం భాజపా నాయకులు జెండాలు లేకుండా రావాలని చెప్పడం రెండు పార్టీలకు సిగ్గు చేటని విమర్శించారు. ప్రత్యేక హోదా కాంగ్రెస్‌కే సాధ్యమని, ప్రాంతీయ పార్టీలతో ఒరిగేదేమీ ఉండదని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అభ్యర్థి అబ్దుల్ ఖాదర్, డీసీసీ అధ్యక్షుడు లక్కసాగరం లక్ష్మీరెడ్డి, నాయకులు శీలం ఓబులేసు పాల్గొన్నారు.

ఆంధ్ర రాష్ట్రానికి పట్టిన పీడ జగన్

- చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రానికి పట్టిన పీడ, శని జగన్‌మోహన్‌రెడ్డి అని చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి అన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని తెదేపా ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే ధ్యేయంగా జగన్ పని చేస్తున్నారని ఆరోపించారు. అవినీతికి, అహంకారానికి ప్యాంటు-షర్టు వేస్తే అదే జగన్ అని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబబా నాయుడు రేయింబవళ్లు రాష్ట్రం కోసం పని చేస్తుంటే ప్రతిపక్ష నేత మాత్రం సరైన సూచనలు చేయకుండా అనవసర



మాట్లాడుతున్న రఘునాథరెడ్డి

విమర్శలకు పాల్పడుతున్నారని ఆక్షేపించారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని రూ.లక్ష కోట్లు అక్రమంగా సంపాదించి దేశంలోనే అత్యున్నత విచారణ సంస్థ సీబీఐ 11 కేసుల్లో ఏ1 ముద్దాయిగా ఉన్న ఆయన అవినీతి గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. నంద్యాల ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడానికి ఆయనకున్న సాక్షి పత్రికకు చెందిన 300 మంది విలేకర్లను ఎన్నికల ప్రచారానికి వాడుకోవడం అన్యాయమని, ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి సంఘటన జరిగిన దాఖలాలు లేవన్నారు. ఈ విషయంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆ సమావేశంలో కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధ్యక్షుడు అంబికా కృష్ణ, హాజరైన నాయకులు

రెచ్చగొడితే రెచ్చిపోతాం.. వైశ్యులే దేశానికి వెన్నెముక

- ఫిల్మ్ టెలివిజన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అంబికాకృష్ణ

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: వైశ్యులను రెచ్చగొడితే, మీ కంటే రెచ్చిపోతామని ఫిల్మ్ టెలివిజన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అంబికా కృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని తెదేపా ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల శిల్పా చక్రపాణి రెడ్డి వైశ్యులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోకపోతే ఎన్నికల్లో బుద్ధి చెబుతామన్నారు. వైశ్యులు వ్యాపారాలు చేసుకొంటూ అత్యధికంగా ప్రభుత్వానికి పన్నులు కట్టి దేశానికి వెన్నెముకగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి వైశ్యులను కించేపరిచే విధంగా శిల్పా మాట్లాడటం తగదన్నారు. రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఎన్నో ఉన్నత పదవులు అనుభవించినా ఎక్కడా మా నాయకులపై అవినీతి అంటకుండా పని చేశారని తెలిపారు. పొట్లాలు కట్టుకొనేవారు నమ్మక ద్రోహులు.. శాలువాలు కప్పుతారు.. ఓట్లు వేయరు అంటూ కించపరుస్తూ మాట్లాడటం వల్ల వైశ్యుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పరుగుపెడుతోందని, దానిని చూసి తెదేపాకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో అఖిల భారత వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు చింతలపూడి రాఘవరావు, పురపాలక ఉపాధ్యక్షుడు గంగిశెట్టి విజయకుమార్, తెదేపా కార్యదర్శి కూరాకుల సుదర్శనశెట్టి, జేవీసీ ప్రసాద్, మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు శ్యాంసుందర్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.



నంద్యాలలో ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేస్తున్న జగన్

అక్కచెల్లెమ్మల కన్నీటి వల్లే రాష్ట్రానికి అరిష్టం

★ నంద్యాల రోడ్‌షోలో జగన్

గడివేముల, నందికొట్కూరు, న్యూస్‌టుడే: అక్కచెల్లెమ్మల కన్నీటి వల్లే రాష్ట్రానికి అరిష్టం కలిగిందని వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నంద్యాలలోని శ్రీనివాస సెంటర్, గుడిపాటిగడ్డలో ఆదివారం నిర్వహించిన రోడ్‌షో సభల్లో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి పదవి కోసం చంద్రబాబు నాయుడు ఆడని అబద్ధం లేదన్నారు. చేయని మోసం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి పదవి కోసం అన్ని సామాజిక వర్గాలను మోసం చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఆరోపించారు. డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు చెందిన రూ.14 వేల కోట్లు మాఫీ చేస్తానని చెప్పారని, ఎన్నికల తర్వాత ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదన్నారు. దీంతో అక్కచెల్లెమ్మలు వడ్డీలు కట్టలేక సున్నా, పావలా వడ్డీకి రుణాలు అందక కన్నీళ్లు పెట్టుకున్నారని చెప్పారు. రామాయణం, ఖురాన్, బైబిల్ ఏది చదివినా మోసం చేయవద్దని చెబుతాయన్నారు. మంచిచేసేవారిని రాముడని, మోసం చేసేవారిని రాక్షసుడు, రావణుడంటారన్నారు. ఎన్నికల్లో మాట ఇచ్చి మోసం చేసేవారిని ప్రజలు నిలదీయాలని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓట్ల కోసం కారు ఇస్తాను, కిలో బంగారు ఇస్తానంటాడన్నారు. రోడ్‌షోలో వాల్మీకి నాయకులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, వీఆర్‌పీఎస్ అధ్యక్షుడు సుభాస్ చంద్రబోస్, వైకాపా నాయకులు బీవై రామయ్య జగన్‌ను కలిశారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. జగన్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులన్నీ చేస్తుందన్నారు. రిజర్వేషన్ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని చెప్పారు. రిజర్వేషన్ల కోసం మీరు పోరాటాలు చేయాలని, నేను కూడా పోరాటం చేస్తానని చెప్పారు. అంతకు ముందు ఉలేమాలతో కలిసి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో వైకాపా అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, పురపాలక ఛైర్‌పర్సన్ దేశం సులోచన, ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీ రహిమాన్, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందమూరి అభిమానులు సైనికుల్లా పని చేయాలి

నంద్యాల గ్రామీణం న్యూస్‌టుడే: నందమూరి అభిమానులు త్వరలో జరగబోయే నంద్యాల ఉప ఎన్నికల్లో సైనికల్లా పని చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వివేకానంద ఆడిటోయంలో డా.రవికృష్ణ అధ్యక్షతన నంద్యాల ప్రాంత నందమూరి అభిమానులతో ఆత్మీయ సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీకి నందమూరి వంశానికి అవినాభావ సంబంధం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో నందమూరి అభిమానులు సైనికుల్లా పని చేసి తెదేపాను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. తెదేపాకు నందమూరి అభిమానులు కొండంత అండగా నిలిచారని, రానున్న ఎన్నికల్లో ప్రతి అభిమాని ఒక బాలయ్యలా కృషి చేయాలన్నారు. నంద్యాల అభివృద్ధి కోసం తెదేపాకు మద్దతు ఇచ్చి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, భూమా నాగమౌనికరెడ్డి, నందమూరి అభిమానులు జిల్లెల్ల శ్రీరాములు, సుదర్శన్, లక్షుమయ్య, మాలిక్, మహబూబ్‌వలీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులు



ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

ప్రతిభ

అంతిమ రుణదాత ఎవరు...?

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయిల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం.
  - కిష్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంక్ అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాత్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

* భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ.5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.
* 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పూర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం
బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం
సి) పటిష్టమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.
డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.
ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.
ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణి చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ.2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

* ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.
* 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.
* కరెన్సీ జారీకి రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ.200 కోట్ల మేర బంగారం, రూ.200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ.400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్టు సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

* వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.
* పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్లు, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ
బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం
సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం
డి) ఆదాయ అసమానతలు తగ్గించడం
ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం
ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం
జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు. అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

* పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.
* గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

IBPS - RRBs Recruitment

ప్రతిభ

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

IBPS Officers Prelims Model Paper - 2017

Reasoning Ability

Directions (1-5): In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer

1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

1. Statements: $A \le R \le N = G \ge T > S$

Conclusions: I. $A < S$ II. $A = S$

(2 - 3):

Statements: $C > R \le E = T$; $R < Y$; $U \ge E$

2. Conclusions: I. $C > Y$ II. $U \ge Y$

3. Conclusions: I. $U \ge R$ II. $T \le U$

(4-5):

Statements: $P \ge R = B \le S$; $C \le B > Z$

4. Conclusions: I. $Z = P$ II. $S \le Z$

5. Conclusions: I. $C < S$ II. $C = S$

Directions (6 - 7): These questions are based on the position of English alphabets.

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?

1) LOJ 2) FID 3) RUP 4) ILN 5) CFA

7. Which of the following will be the next letter in the following letter series?

B C E H L ?

1) Q 2) P 3) O 4) Cannot be determined 5) None of these

Directions (8 - 10): Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.

8. Who lives on the topmost floor?

1) B 2) C 3) E 4) G 5) Cannot be determined

9. Who lives immediately above D's floor?

1) A 2) B 3) C 4) F 5) G

10. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?

1) F 2) D 3) B 4) G 5) C

Directions (11 - 15): Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

11. Which watch is Suman's preference?

1) Titan 2) Fastrack 3) Samay 4) Cannot be determined 5) None of these

12. Which pen is Harsh's preference?

1) Lamy 2) Pointer 3) Lexi 4) Cannot be determined 5) None of these

13. Which watch is Harsh's preference?

1) Samay 2) Fastrack 3) Timex 4) Cannot be determined 5) None of these

14. Who's preference is Swift?

1) Harsh 2) Amit 3) Veena 4) Cannot be determined 5) None of these

15. Which watch is Veena's preference?

1) Samay 2) Fastrack 3) Titan 4) Cannot be determined 5) None of these

Directions (16 - 18): In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer

1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

16. Statement: Please send an official letter rather than semiofficial on this subject this time.

Assumptions:

I. The format and emphasis of different types of letters is different.

II. We can send different types of letters on the same subject.

17. Statement: Please check the availability of 2 tickets from Delhi to Lucknow.

Assumptions:

I. Person checking knows the desired mode of travel.

II. Person checking knows the details of the person travelling.

18. Statement: If you want to increase your writing speed, use 0.7 pen.

Assumptions:

I. There are different types of pens available.

II. The person being told understands what is 0.7 pen.

Directions (19 - 20): Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

19. On which day was Yasir born? (His date of birth is February 29)

I. He was born between year 2005 and 2011.

II. He will complete 4 years on February 29, 2012.

20. Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?

I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.

II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (21 - 25): Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

21. What is the position of V with respect to Q?

1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

22. Which of the following represents persons seated at two extreme ends of the line?

1) S, R 2) Q, S 3) R, P 4) X, Q 5) V, X

23. How many persons are seated between R and P?

1) One 2) Two 3) Three 4) Four 5) None

24. If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?

1) Q 2) T 3) R 4) S 5) W

25. Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?

1) P 2) Q 3) T 4) S 5) V

Directions (26 - 30): Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

26. Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?

1) O – Wednesday 2) N – Friday 3) M - Thursday 4) Q – Saturday 5) S - Tuesday

27. Which of the following represents the day on which N attended a Seminar?

1) Saturday 2) Sunday 3) Thursday 4) Tuesday 5) Other than those given as options

28. Who amongst the following attended Seminar in Seoul?

1) M 2) O 3) Either M or P 4) P 5) Cannot be determined

29. Which of the following combinations of Day-Person-City is definitely true?

1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

30. Which of the following statements is true as per the given arrangement?

1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Semirar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

Key

1-3	7-1	13-2	19-3	25-1
2-3	8-4	14-1	20-1	26-3
3-1	9-3	15-3	21-5	27-1
4-3	10-5	16-5	22-2	28-4
5-2	11-3	17-1	23-3	29-5
6-4	12-2	18-5	24-4	30-2.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

కుటుంబ మంత్రణంలో 12 జంటలు రాజీ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలు మహిళా పోలీసు స్టేషన్‌లో ఆదివారం డీఎస్పీ వెంకటాద్రి నేతృత్వంలో కుటుంబ మంత్రణం నిర్వహించారు. హాజరైన జంటల వాదనలు విని రాజీ దిశగా మంత్రణం చేశారు. ఈనెల 7 నుంచి 13 వరకు నిర్వహించిన మంత్రణానికి 19 జంటలు హాజరయ్యాయని, వాటిలో 12 జంటలు కలిసి కాపురం చేసేందుకు అంగీకరించినట్లు డీఎస్పీ వెల్లడించారు. రెండు జంటలను కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించామని, మరో రెండు జంటలను తదుపరి మంత్రణానికి హాజరుకావాలని సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎద్దులబండిని ఢీకొన్న ద్విచక్ర వాహనం.. యువకుడి దుర్మరణం

ఆలూరు పట్టణం, చిప్పగిరి, న్యూస్‌టుడే : ఓ ద్విచక్ర వాహనం ఎద్దుల బండిని ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందగా మరొకరు గాయపడిన ఘటన ఆలూరు సమీపంలోని గుంతకల్లు వెళ్లే మార్గంలో ఆదివారం జరిగింది. చిప్పగిరి మండలం నంచర్లకు చెందిన శివ, బెల్డోణ గ్రామానికి చెందిన అజయ్ తమ కుటుంబసభ్యులతో కలసి గుంతకల్లులోని హౌసింగ్ బోర్డు కాలనీలో నివసిస్తున్నారు. వీరు ఓపని నిమిత్తం ద్విచక్ర వాహనంపై ఆలూరు వచ్చారు. తిరిగి గుంతకల్లు వెళ్తుండగా ఆలూరు సమీపంలోని హత్తిబెళగల్ బస్సు ప్రాంగణం వద్ద ఎద్దుల బండిని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు 108లో గుంతకల్లు ఆసుపత్రికి తరలిస్తుండగా శివ (24) మార్గమధ్యలో ప్రాణాలు వదిలారు. అజయ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిద్దరూ చిన్ననాటి స్నేహితులు. ఎక్కడ ఏ పని ఉన్నా ఇద్దరూ కలిసే వెళ్తుంటారు. అందులో భాగంగానే ద్విచక్ర వాహనంపై ఆలూరు వచ్చి తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమని సమీపంలోని పొలాల్లో పనిచేస్తున్న పలువురు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆలూరు ఏఎస్సై నరసింహులు తెలిపారు.



శివ (దాచినచిత్రం)

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు: అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి..? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అడుతూ పాడుతూ... (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభిరుచి: ముసుముసులు 'గసగసాలరైస్', మీఠేసెంట 'మూంగ్‌దాల్ కోఫ్తాక్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహా' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు... 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీందాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: అలితో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో..., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్త్ & బ్యూటీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
★ ఆయుష్ (ఉ. 9:30)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
★ అందరికీ ఆరోగ్యం (ఉ.10:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్తీ డయాబెటిక్ - (మ. 1:30)
★ జీవనరేఖ – ఎమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోపుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & మక్కజొన్న పెరుగు వడలు, ఉ.6.30: బెస్ట్ ఆఫ్ ఇండియా - తిల్ గుల్ వాడి & మటర్ కరాంజీ, ఉ.7.00: వావ్ ఏమి రుచి – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, ఉ.9.30: మమ్మీస్ కిచెన్ – రాగి లడ్డులు, ఉ.9.45: ప్రముఖ గేయ రచయిత రఘు కుంచె తో "చటపట్" – జామకాయ పచ్చడి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బ్రౌన్ రైస్ కిరాన్, ఉ.11.15, రా.8:30: డైల్ మెనూ – రాగి కుడుములు, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, మ.12.00: బెస్ట్ ఆఫ్ ఇండియా - అంజీర్ అల్మండ్ కి కట్లీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహారిక్, మ.12.30, రా.8.45: "కొ అండ్ కొ" సూపర్ చెఫ్ - దనియ బర్ఫీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అరిటిల పాయసం, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్పెషల్) – చికెన్ పెప్పర్ స్పైసర్స్ & ప్రాన్స్ యోగర్ట్ ఆస్పరిడ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఓట్స్ పాయసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ట్రెస్ లిచి, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – మెంతి పులిహోర, మ.2.30: పోటా పెఫ్ – స్వీట్ పోహా, మ.3.15: ఈవారం – మిక్స్ రవ్వ కిచిడి, సా.5.15: స్నాక్స్ – చిట్టి అవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 మంటారావం, 06-30 ప్రార్థన సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 మంటారావం, 09-30 సుఖీభవ, 10-00 మంటారావం, 10-30 ఈటీవీ టాక్స్, 11-00 మంటారావం, 11-30 ఐడి సంగతి, మధ్యాహ్నం: 12-00 మంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 మంటారావం, 02-35 సఖి, 03-00 మంటారావం, 03-30 సుఖీభవ, సాయంత్రం: 04-00 మంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 మంటారావం, 05-30 అంతర్యామి, 06-00 మంటారావం, 06-30 జై కిసాన్, రాత్రి: 07-00 మంటారావం, 07-30 ఐడి సంగతి, 08-00 ఈటీవీ 360° 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 మంటారావం, 10-30 ఈటీవీ టాక్స్, 11-00 మంటారావం, 11-30 ఐడి సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 మంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 మంటారావం, 09-30 ఈటీవీ టాక్స్, 10-00 మంటారావం, 10-30 సుఖీభవ, 11-00 మంటారావం, 11-30 ఐడి సంగతి, మధ్యాహ్నం: 12-00 మంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 మంటారావం, 02-35 సఖి, 03-00 మంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, సాయంత్రం: 04-00 మంటారావం, 04-30 సుఖీభవ, 05-00 మంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, రాత్రి: 07-00 మంటారావం, 07-30 ఐడి సంగతి, 08-00 ఈటీవీ 360° 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 మంటారావం, 10-30 ఈటీవీ టాక్స్, 11-30 ఐడి సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

(TTD) ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తినిత్య మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, మధ్యాహ్నం: 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్రనామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, సాయంత్రం: 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.వి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 శ్రీ నాదనీరాజనం - తిరుమల, రాత్రి: 07-30 లైవ్ మంటానాదం + శ్రీనివాసగద్యం + శివమంజాకర్తి + లింగాష్టకం, 08-00 భక్తివైభవం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV ఉదయం: 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, సాయంత్రం: 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకచమకం, రాత్రి: 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజన సందడులు, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు ఉదయం: 07-30 ఓంకారం, 08-00 సినిమా: తడాఖా, 11-00 కామెడీ కిలాడీలు రిపీట్, మధ్యాహ్నం: 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కొడుకు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, సాయంత్రం: 04-00 కామెడీ కిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., రాత్రి: 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బాబు బంగారం.

మా ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశిఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: చూడాలని ఉంది, మధ్యాహ్నం: 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 ఉద్యమసమూపుల్ప, 02-30 బిగ్‌బాస్ రిపీట్, సాయంత్రం: 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకే జాను, 06-00 ఉయ్యాల జంపాల, 06-30 చిన్నారి పెళ్లికూతురు, రాత్రి: 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మేజర్ చంద్రకాంత్, మధ్యాహ్నం: 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, సాయంత్రం: 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, రాత్రి: 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శశిరేఖ పరిణయం, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: పటాస్.


HBO ఉదయం: 06-00 ఎనీగివెన్ సండే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విన్ని ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, మధ్యాహ్నం: 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ ఫూ పాండా, సాయంత్రం: 04-21 13 అవర్స్, రాత్రి: 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావోలిన్ సాకర్.

వేరుసెనగలో ఎర్రగొంగళి పురుగు

ప్రస్తుతం జూన్, జులై మాసాల్లో విత్తిన వేరుసెనగను ఎర్రగొంగళి పురుగులు ఆశించాయి. ఇవి ఒక పొలం నుంచి మరో పొలంలోకి ప్రవేశించి ఆ ప్రాంతంలోని వేరుసెనగను నష్టపరుస్తాయి. రైతులు సామూహికంగా కొన్ని నివారణ చర్యలు చేపడితే ఎర్రగొంగళిని పూర్తిగా అరికట్టవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు.

రెక్కల పురుగులు: జూన్, జులై నెలల్లో పడే వర్షాలకు భూమిలోని కోశస్థదశ నుంచి బయటకు వస్తాయి. ఈ రెక్కల పురుగులు తెలుపుతో కూడిన లేత గోధుమ రంగులో ఉండి పైరెక్కల అంచున పసుపు చార కల్గి ఉంటాయి. తల్లి రెక్కల పురుగులు ఒక్కొక్కటి దాదాపు వెయ్యికి పైగా పసుపు పచ్చని/తెల్లని గుడ్లను గుంపులు గుంపులుగా వేరుసెనగ ఆకులపై, గడ్డి మొక్కలపైన, కరెంట్ స్తంభాలపైన అలాగే పరిసర ప్రాంతాల్లో ఎక్కడబడితే అక్కడ పెడతాయి.

గొంగళి పురుగు దశ: గొంగళి పురుగు 5 దశలలో పెరిగి పెద్దదవుతుంది. గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులు పొలంలోని వేరుసెనగ, కంది, అలసంద, జొన్న వంటి పంటలను ఆశించి వాటి పచ్చదనాన్ని గోకి తింటాయి. బాగా ఎదిగిన గొంగళి పురుగులు ఆకులను, ఈనెలను పూర్తిగా తినేసి కొమ్మలు, మొదళ్లు మాత్రమే మిగులుస్తాయి. పురుగులు చివరి దశలో, భూమి లోపలికి వెళ్లి కోశస్థ దశలోకి ప్రవేశిస్తాయి. ఈ దశలో 6-8 నెలలుండి, తదుపరి సంవత్సరం మే, జూన్ నెలల్లో పడే వర్షాలకు రెక్కల పురుగులుగా బయటకు వస్తాయి. వీటిని సకాలంలో నివారించకపోతే పూర్తి పంటను నాశనం చేసి తీవ్ర నష్టాన్ని కల్గిస్తాయి.



చేపట్టాల్సిన చర్యలు

★ వర్షం పడిన మరుసటి రోజు రాత్రి 7-10 గంటల మధ్య రైతులు సామూహిక మంటలు వేయడం లేదా దీపపు ఎరలను అమర్చడం ద్వారా రెక్కల పురుగులను నాశనం చేయవచ్చు.

★ గుడ్ల సముదాయాలను అప్పుడే గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులను నాశనం చేయాలి.

★ అలసంద లేదా ఆముదం ఎర పంటలను వేయడం వల్ల ఎర్రగొంగళి పురుగులు వేరుసెనగ కంటే వీటికే ఎక్కువ ఆకర్షింపబడతాయి.

★ గుడ్ల సముదాయం లేదా పిల్ల పురుగులను గమనించిన వెంటనే వేపనూనె 5 మి.లీ./లీటరు నీటికి లేదా 5 శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.

★ జిల్లేడు కొమ్మలను పొలంలో అక్కడక్కడా ఉంచడం వల్ల, పొలం చుట్టూ లోతు సాలు తీసి జిల్లేడు కొమ్మలను ఉంచడం ద్వారా పురుగులు ఆకర్షితమవుతాయి. తర్వాత పురుగులను ఏరి నాశనం చేయవచ్చు.

★ చిన్న గొంగళి పురుగులను గమనించినప్పుడు పిచికారి చేయడానికి నీటి సదుపాయం లేనట్లయితే, మిథైల్ పారాథియాన్ పొడి మందును ఎకరాకు 10 కిలోల చొప్పున చల్లాలి.

★ ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు మోనోక్రొటోఫాస్ 320 మి.లీ. 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా పొలంలో పిచికారి చేయాలి.

విషపు ఎరలు: పురుగుల మీద ఒత్తుగా ఉన్న వెంట్రుకల వల్ల పురుగుల మందు పిచికారి చేసినప్పటికీ అంతగా ప్రభావం ఉండకపోవచ్చు. ఈ పరిస్థితిలో విషపు ఎరల ద్వారా ఈ పురుగులను నియంత్రించవచ్చు. వరి తవుడు 10 కిలోలు + బెల్లం ఒక కిలో + ఒక లీటరు క్వినాల్‌ఫాస్ తగినంత నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి ఎకరా పొలంలో అక్కడక్కడా చల్లి పురుగుల ఉధృతిని తగ్గించవచ్చు.

– న్యూస్‌టుడే, కలికిరి గ్రామీణ (చిత్తూరు జిల్లా)

పశువుల్లో మందగుది సమస్య

మందగుది(చిలక్కొట్టుడు) సమస్య వల్ల పశువులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటాయి. ఈ సమస్య ఉంటే వడి వడిగా నడవలేవు. శస్త్రచికిత్స ద్వారా ఈ సమస్య సరిచేయవచ్చు. ఈ సమస్యను తెలంగాణ ప్రాంతంలో దిల్ల, తిమ్మిరి, రాయలసీమలో చిలక్కొట్టుడు, కోస్తాలో మందగుది అని పిలుస్తుంటారు. మందగుది పశువులు పడుకొని లేచి నడిచినపుడు ఈ సమస్య బాగా కనబడుతుంది. నడిచేటప్పుడు కాళ్ల గిట్టలు నేలకు రాసుకొని అరిగిపోతాయి. పాడి పశువుల పాలదిగుబడి తగ్గిపోతుంది. కొంతమంది రైతులు మందగుది ఉన్న పశువులను హీనంగా చూస్తూ అమ్మి వేస్తుంటారు. ఈ సమస్య ఉన్న పశువును పడుకోబెట్టి ఆపరేషన్ చేసి తొడ కాలు బాగాన్ని శుభ్రపరిచి, కీలు భాగంలో గల లిగమెంట్‌ను గుర్తించి, శస్త్రచికిత్స ద్వారా కట్ చేయాలి. ఈ చికిత్స అయిన తరువాత అవసరం అనుకుంటే కట్టువేస్తారు. అవసరమైన మందులు వాడి నయం చేసుకోవచ్చు. శస్త్రచికిత్సను అనుభవం గల వైద్యునితో చేయించాలి. శస్త్రచికిత్స చేసిన పశువులు మామూలుగా నడవగలుగుతాయి.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరిజిల్లా)

■ ఎన్సీసీతో ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు

■ జాతీయస్థాయిలో రాణిస్తున్న కర్నూలు బాలికలు

■ ప్రవేశాలకు పెద్దఎత్తున హాజరు

శిబిరోత్సాహం



బాలికలు ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తున్నారు. సామజిక సేవలో పాల్గొంటూ.. నాయకత్వ లక్షణాలు అందిపుచ్చుకొంటూ దేశసేవ చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థినులు ఎన్సీసీలో తమ సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు. కొత్తగా కళాశాలల్లో చేరి వారి లక్ష్యాలకు అనుగుణంగా మెరుగులు దిద్దుకొని ఉన్నత శిఖరాలు చేరడానికి అడుగులు వేస్తున్నారు. ఎన్సీసీ కోర్సులకు ఆయా డిగ్రీ కళాశాలల్లో ఎంపికలు మొదలవగా ప్రస్తుతం బాలికలు, మహిళల విభాగం నుంచి పెద్దఎత్తున ముందుకు వస్తున్నారు. దాదాపు 400 మంది ఇప్పటికే చేరగా ఈ ప్రక్రియ పూర్తయ్యే లోపు వేలల్లో చేరే అవకాశం ఉంది.

- న్యూస్‌టుడే, కర్నూలు బీక్యాంపు

కోర్సుల నిర్వహణ ఇలా..

- డిగ్రీ కళాశాల స్థాయిలో మూడు సంవత్సరాలపాటు కోర్సు ఉంటుంది. ప్రతి ఆది, రెండో శనివారం శిక్షణ శిబిరాలు ఉంటాయి.
- వివిధ ప్రాంతాల్లో ఏడాదిలో 20 నుంచి 30 శిబిరాలు జరుగుతాయి. ఇందులో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపే పర్వతారోహణ, తల్‌సైనిక్, ఆర్డీసీ, జాతీయ భావం పెంపొందించడం కోసం జాతీయ సమైక్యత శిబిరాలు కీలకమైనవి.
- ద్వితీయ సంవత్సరంలో బీ, తృతీయ సంవత్సరం సి సర్టిఫికేట్ పరీక్షలు ఉంటాయి.
- ఎన్సీసీ పరీక్ష రాయాలంటే విద్యార్థి తప్పనిసరిగా ఒక శిబిరంలో పాల్గొనాలి.
- ఎన్సీసీ పరీక్షలో గ్రేడింగ్‌తో కూడిన మార్కులు ఉంటాయి.
- ఎన్సీసీ-సీ పత్రాలు పొందిన వారికి ఉన్నతవిద్యలో, రక్షణ రంగంలో 2 శాతం రిజర్వేషన్ కోటా ఉంటుంది.

రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో 100 ప్రైవేటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 70 కళాశాలల్లో ఎన్సీసీ ఉంది. కళాశాల ట్రూప్‌లో 105, కంపెనీలో 200 సీట్లు ఉంటాయి. ఇప్పటికే ఎన్సీసీలో చేరిన విద్యార్థినులు కీలకమైన పర్వతారోహణ, తల్‌సైనిక్, ఆర్డీసీ శిబిరాల్లో సత్తా చాటుతూ పురుషులకు దీటుగా నిలుస్తున్నారు. ఎన్సీసీ కోర్సులతో ఉజ్వల భవితకు పునాది వేసుకుంటూ మరింత బాలికల్లో స్ఫూర్తి నింపుతున్నారు.

కీలకమైన ఎన్సీసీ శిబిరాల్లో పాల్గొన్న విద్యార్థినులు

శిబిరాలు	2014-15	2015-16	2016-17
తల్‌సైనిక్	3	4	2
ఆర్‌డీసీ	1	2	3
జాతీయ సమైక్యత	6	4	6

బాలికల, మహిళల విభాగంలో ప్రవేశాలు ఇలా..

2014-15	2015-16	2016-17
850	2150	2800



ఈ ఏడాది జరిగే రాష్ట్ర శిబిరాలకు కర్నూలు నుంచి ఎంపికైన విద్యార్థినులు

ఎంతో ఆసక్తితో చేరా - వైష్ణవి, పగిడ్యాల



ఎన్సీసీలో చేరాలని కోరిక ఉండేది. డిగ్రీలో అవకాశం దొరకడంతో ఎన్సీసీ ఎంపికల్లో పాల్గొన్నా. మొదటి సంవత్సరం కోర్సులో ప్రవేశం పొందా. ఈ విభాగంలో పనిచేస్తే క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం వంటివి అలవడుతాయి. భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలుస్తానన్న నమ్మకం ఉంది. అధిక సంఖ్యలో విద్యార్థినులు ఎన్సీసీ శిక్షణకు ముందుకు రావడం శుభపరిణామమే!

నాయకత్వ లక్షణాలతోపాటు..- శిరీష, రేగడగూడూరు



గ్రామస్థాయిలో చదువుకున్నాం. ఇంటర్మీడియట్ పూర్తిచేసి కర్నూలులోని ప్రైవేటు కళాశాలలో చేరా. ఎన్సీసీ కోర్సు ప్రాధాన్యం గురించి అధ్యాపకులు వివరించారు. ఎన్సీసీలో చేరితే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలుసు. వీటితోపాటు నాయకత్వ లక్షణాలు అలవడుతాయి. అమ్మ, నాన్నల ప్రోత్సాహం ఉంది. పోలీసు ఉద్యోగం సాధించడమే నా లక్ష్యం.

జాతీయ స్థాయి శిబిరాలపై గురి..- పార్వతి, పూలతోట



కర్నూలు నగరానికి 10 కిలో మీటర్ల దూరంలో మా గ్రామం ఉంది. ఇంటర్‌లో ఎన్సీసీ చేరాలని ఉండేది. కానీ నేను చదివిన కళాశాలలో ఎన్సీసీ లేదు. దీంతో కొంత నిరుత్సాహపడ్డా. డిగ్రీలో ఎన్సీసీ ఉన్న కళాశాలలో చేరా. జాతీయ సమ్మైకత శిబిరంలో పాల్గొని సత్తా చాటాలని ఉంది. ఎన్సీసీ ఉన్నతాధికారుల మార్గదర్శనంలో ఈ రంగంలో ఆదర్శంగా నిలవాలన్నదే నా లక్ష్యం.

లక్ష్యం వైపు అడుగులు

-రేణుక, తేజ (కోడుమూరు, శ్రీకాకుళం)



మా ప్రభుత్వ కళాశాలలో ఎన్సీసీ ఎంపికలు ఇంకా జరగలేదు. సీనియర్లు సైతం ఎన్సీసీలో చేరి రాణిస్తున్నారు. ఎంపికల కోసం ఎదురు చూస్తున్నాం. కీలకమైన ఆర్డీసీ, తల్‌సైనిక్ శిబిరాల్లో పాల్గొని ప్రధానమంత్రి, రాష్ట్రపతి చేతుల మీదుగా బహుమతులు అందుకోవాలన్నది లక్ష్యం. దేశసేవ చేయడానికి సైతం సిద్ధంగా ఉన్నాం.

త్వరలో భక్తులకు వెండి నాణేల విక్రయం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల దేవస్థానం తరపున త్వరలో వెండి నాణేలను భక్తులకు విక్రయించనున్నారు. ఈ వెండి నాణేలపై భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల రూపాలను ముద్రించనున్నారు. ఈ మేరకు దేవస్థానం ఈవో భరత్‌గుప్తా నాణేల తయారీకి ఆర్డర్ ఇచ్చారు. ప్రస్తుతం స్వామి అమ్మవార్ల గర్భాలయ ద్వారబంధనాలకు బంగారు తాపడం చేసిన నేపథ్యంలో త్వరలో బంగారు రథం తయారు చేయాలన్న ఆలోచనలో ఈవో ఉన్నారు. ఆలయ ప్రాంగణంలో సులభతరంగా తిరిగే విధంగా బంగారు రథం తయారీకి అంచనాలు సిద్ధం చేయాలని ఈఈ శ్రీనివాసరావుకు ఆదేశించారు. రత్నగర్భగణపతికి కూడా బంగారు తాపడం చేయాలన్న ప్రయత్నంలో ఈవో చర్యలు చేపట్టారు.


కనరేమి.. ఇది ప్రమాద 'గొయ్యి'

భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకొనేందుకు నిత్యం వేలాదిమంది భక్తులు శ్రీశైలం వస్తుంటారు. దేవస్థానం అధికారులు భక్తులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నా, చిన్నపాటి సమస్యలు పట్టించుకోకపోవడంతో పెద్ద ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అన్నదాన భవనం, ప్రసాద విక్రయ కేంద్రాలు, పరిపాలనా భవనం ఒకేచోట ఉన్నాయి. నిత్యం అధికారులంతా ఇక్కడ తిరుగుతునే ఉంటారు. అయినా అధికారులు ఈ చిన్నపాటి సమస్యపై దృష్టి పెట్టకపోవడం బాధాకరం. స్వామి అమ్మవార్లను దర్శించుకొన్న భక్తులందరూ ఈ రహదారిలోనే వచ్చి ప్రసాదాల్ని, అన్నప్రసాదం స్వీకరిస్తారు. అలాంటి ఇక్కడ ఉన్న గుంతలో ఇప్పటికే వాహనాలతో పాటు భక్తులు ప్రమాదాలకు గురైన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఆదివారం భక్తుల వాహనం ఇలా గుంతలో ఇరుక్కుపోయింది. ఇప్పటికైనా గొయ్యిని కప్పి వేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి. **- న్యూస్‌టుడే, శ్రీశైలం**



స్ఫూర్తి ప్రదాతలు.. స్వాతంత్ర్య సమరయోధులు

పంద్రాగస్టు పండగ



నాటి జ్ఞాపకాలు

కర్నూలు సాంస్కృతికం, న్యూస్‌టుడే : క్రీ.శ. 1800 నవంబర్ 1వ తేదీన మద్రాసు ప్రభుత్వం సర్ థామస్ మన్రో సీడెడ్ జిల్లాల ప్రిన్సిపల్ కలెక్టర్‌గా నియమించటంతో జిల్లాలో ఆంగ్లేయుల పాలన ప్రారంభం అయింది. ఇదే సమయంలో జిల్లాలో 150 మంది పాలెగాళ్లు తమ తమ ప్రాంతాల్లో తిరుగులేని పాలకులుగా ఉండేవారు. మన్రో కొందరు పాలెగాళ్లకు నచ్చజెప్పి మరికొందరిని భయపెట్టి ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. కోటకొండ, కప్పట్రాళ్ల, దూదేకొండ, పందికోన, దేవనకొండ, బసవాపురం, అవుకు, నల్లగట్ల, కోవెలకుంట్ల ముత్యాలపాడు, ప్యాపిలి, మద్దికెర, వంటివి ఆనాటి పాలెగాళ్ల ముఖ్య కేంద్రాలు. 1807 వరకు మన్రో కలెక్టర్‌గా ఉన్నారు. 1846 వరకు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తొలి తిరుగుబాటు తెర్నేకల్లు గ్రామంలో జరిగింది. 1801 ముత్తుకూరు గౌడప్ప, 1823లో కర్నూలు చివరి నవాబు గులాం రసూల్ ఖాన్ ఆంగ్లేయులపై తిరుగుబాటు చేశారు. 1847లో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 9వ వేల మంది సైనికులను వెంటబెట్టుకొని కోవెలకుంట్ల, రుద్రవరం, శిరువెళ్ల, ముండ్లపాడు, కృష్ణంశెట్టి పల్లె వంటి ప్రాంతాల్లో ఆధిపత్యాన్ని నెలకొల్పి ఆంగ్లేయులకు సవాలుగా నిలిచారు. జిల్లాకు చెందిన పాలెగాళ్లు తమ వీరోచిత పోరాటాలతో నాడు ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపారు.

సర్దార్ నాగప్ప దంపతులు.. స్మరణీయులు

కర్నూలు కొండారెడ్డి బురుజు వెనక భాగంలో నివసించిన సర్దార్ నాగప్ప, అమరావతమ్మ దంపతులు స్వాతంత్ర్యోద్యమంలో అంకిత భావంతో పనిచేసిన దంపతులుగా జిల్లా చరిత్రలో మిగిలి పోయారు. జైలు జీవితం గడిపిన వీరు వందేమాతర ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన సర్దార్ నాగప్ప నివసించిన వీధికి ఆయన పేరును పెట్టారు.